విశాలాంధ్ర
తిరుపతి జిల్లా
చిత్తూరు జిల్లా

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి..

పేరు మార్పు దుర్మార్గపు చర్య

- గ్రామీణ ఉపాధిహామీ పథకం పేరు మార్పును ఉపసంహరించకపోతే ప్రజలు క్షమించరు
- ఏ.పీ. మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి పి. దుర్గా భవాని

విశాలాంధ్ర-చిత్తూరు: మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు ను మార్చడం దుర్మార్గపు చర్యని ఏపీ మహిళ సమాఖ్య ప్రధాన కార్యదర్శి దుర్గ భవాని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్యచిత్తూరు జిల్లా ముఖ్యుల సమావేశం శనివారం చిత్తూరులోని ఎస్టియు కార్యాలయంలో వి. కోమల అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఏపీ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఏ. విమల, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. దుర్గా భవాని లు మాట్లాడుతూ భారతదేశంలో శ్రామికుల కోసం, బడుగు బలహీన వర్గాల కోసం ప్రత్యేకంగా దళిత గిరిజనుల బ్రతుకుల కోసం ఉన్నటువంటి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును బిజెపి మోడీ ప్రభుత్వం మార్పు చేయడం దుర్మార్గపు చర్యని తీవ్రంగా విమర్శించారు భారత దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పోరాటంలో పాల్గొన్న జాతిపిత మహాత్మా గాంధీ పేరును మార్చడాన్ని ప్రజలు క్షమించరు అని విమర్శించారు 100 రోజుల రోజుల పని దినాన్ని 125 రోజులకు కొనసాగిస్తామని చెప్పడం ప్రజలను మభ్యపెట్టడమేనన్నారు నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇష్టానుసారంగా బిల్లులు తీసుకొస్తూ పథకాల పేరును మార్చడం ఎంతవరకు సమంజసమన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ పేరుతో ఉన్న జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని పేరు మార్చడం అంటే భారత దేశ ప్రజలను అవమానించడమే నన్నారు. గాంధీని అవహేళన చేసినట్లేనని వాపోయారు కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినటువంటి పథకాల పేర్లను మార్చడమే కాకుండా ప్రజల హక్కులను కూడా కాలరాస్తూ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని తమకు అనుకూలంగా మలుచుకోవడాన్ని తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రంలో మహిళల పైన దాడులు జరుగుతున్న మానభంగాలు జరుగుతున్న అత్యాచారాలు జరుగుతున్న పోలీస్ అధికారులు సకాలంలో స్పందించలేద న్నారు. దీనిపై విజయవాడలో జరగనున్న ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యు జాతీయ కౌన్సిల్ సమావేశంలో చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకొని పోరాటానికి సన్నద్ధం అవుతున్నట్లు తెలిపారు ఈ సమావేశంలో ఏ.పీ.మహిళా సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వి. జయలక్ష్మి, సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్. నాగరాజు, ఏపీ మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి కే.విజయ గౌరీ, పెద్ది రెడ్డి కవిత,ఏ.పీ. మహిళా సమైక్య సమాఖ్య జిల్లా నాయకులు ఏ జమీలాభి బి కుమారి వి కోమ ల నగర నాయకులు రమాదేవి, లతా రెడ్డి, ఫైరోజ్, కవిత, చాందిని సమావేశంలో రాష్ట్ర నాయకులకు కట్టమించి శాఖ నాయకులు హంస,జయలక్ష్మి,ఉష,సులోచన, సుందరమ్మ, రాజేశ్వరి కలసి వెంకటేశ్వరస్వామి పటాన్ని అందజేసి సాలువ కప్పి సన్మానించారు.

ఎపిఎస్ పిడిసిఎల్ ఆధ్వర్యంలో సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభం

- వివిధ పాఠశాలల విద్యార్థులతో 50 స్టాల్స్ ఏర్పాటు
- అకట్టుకుంటున్న సైన్స్ స్టాల్స్
- విద్యార్థుల నైపుణ్యంపై ప్రశంసల జల్లు
- మొదటిరోజు 6వేల మంది విద్యార్థుల సందర్శన
- ఎపిఎస్ పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి వెల్లడి

విశాలాంధ్ర - తిరుపతి సిటీ : ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ(ఎపిఎస్పిడిసిఎల్) ఆధ్వర్యంలో ఈనెల 20, 21తేదీల్లో రెండు రోజులపాటు జరిగే సైన్స్ ఎగ్జిబిషన్ శనివారం ప్రారంభమైంది. ఇంధన పరిరక్షణ వారోత్సవాల్లో భాగంగా తిరుపతిలోని ఎన్ఆర్ కన్వెన్షన్ హాల్లో ఎపిఎస్పిడిసిఎల్ ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ ను ఆ సంస్థ చైర్మన్ %ఒ% మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి, తిరుపతి నియోజకవర్గ శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు శనివారం ఉదయం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జ్యోతి ప్రజ్వలన అనంతరం శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు విద్యార్థులు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించి, విద్యార్థుల ప్రతిభను కొనియాడారు. సంస్థ పరిధిలోని తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల నుంచి విద్యార్థులు సైన్స్ ఎగ్జిబిషన్ లో 50కి పైగా ఏర్పాటు చేసిన స్టాల్స్ చూపరులకు విశేషంగా ఆకట్టుకున్నాయి. సైన్స్ ఎగ్జిబిషన్ ను సందర్శించేందుకు తిరుపతి పరిసర ప్రాంతాల్లోని వివిధ పాఠశాలల నుంచి సుమారు 6వేల మంది విద్యార్థులు తరలివచ్చారు. దీంతో పాత తిరుచానూరు రోడ్డులో విద్యార్థుల సందడి కారణంగా పండగ వాతావరణం నెలకొంది. ఎగ్జిబిషన్లో ప్రతి స్టాల్ లోనూ విద్యార్థుల బృందం ఆయా ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను విశదీకరిస్తూ సందర్శకులకు అవగాహన కల్పించారు.విద్యార్థుల ప్రతిభ అద్భుతంఇంధన పరిరక్షణ వారోత్సవాల్లో భాగంగా సైన్స్ ఎగ్జిబిషన్ స్టాల్స్ ఏర్పాటులో విద్యార్థులు అద్భుత ప్రతిభా పాటవాలను ప్రదర్శించారని ఎపిఎస్పిడిసిఎల్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి వెల్లడించారు. సోలార్ ప్రాజెక్టులు, అటవీ సంరక్షణ, విద్యుత్ ఉపకరణాల పనితీరు, విద్యుత్ ఉత్పత్తి, సరఫరా తీరు తదితర అంశాలపై కళ్ళకు కట్టినట్లుగా స్టాల్స్ ఏర్పాటు చేయడం విద్యార్థుల ప్రతిభకు నిదర్శనమని కొనియాడారు. నేటి విద్యార్థులే రేపటి శాస్త్రవేత్తలని, సైన్స్ ఎగ్జిబిషన్లను సందర్శించడం ద్వారా విద్యార్థులు వివిధ అంశాలపై అవగాహనను మరింతగా పెంపొందించుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. సైన్స్ ఎగ్జిబిషన్లో స్టాల్స్ ను అద్భుతంగా ఏర్పాటు చేయడంలో సహకరించిన ఉపాధ్యాయులకు, ఎన్జిఓ సంస్థల ప్రతినిధులకు, ఎపిఎస్పిడిసిఎల్ అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.నేడు మంత్రి గొట్టిపాటిచే బహుమతుల ప్రదానంఇంధన పరిరక్షణ వారోత్సవాల్లో భాగంగా సంస్థ పరిధిలోని 9 జిల్లాల్లో విద్యార్థులకు నిర్వహించిన క్విజ్, వక్తృత్వపు పోటీలు, సైన్స్ ఎగ్జిబిషన్ లో స్టాల్స్ పోటీలో విజేతలకు ఈనెల 21వతేదీన సాయంత్రం 5 గంటల నుంచి బహుమతుల ప్రదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి తెలిపారు. రాష్ట్ర ఇంధన శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్ చేతుల మీదుగా విజేతలకు బహుమతులను ప్రదానం చేయనున్నట్లు వివరించారు.సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభ కార్యక్రమంలో ఎపిఎస్పిడిసిఎల్ డైరెక్టర్లు కె. గురవయ్య, పి. అయూబ్ ఖాన్, చీఫ్ జనరల్ మేనేజర్లు కె. ఆదిశేషయ్య, జె. రమణాదేవి, పి. హెచ్. జానకిరామ్, యం. ఉమాపతి, జనరల్ మేనేజర్లు శ్రీనివాసులు, కృష్ణా రెడ్డి, తిరుపతి సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ వి. చంద్ర శేఖర్ రావు, జగదీష్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సి. గంగాధర్ రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు జయప్రకాష్, రమేష్, ముని ప్రసాద్, అంజనేయులు, స్వాతి, ఎన్జీఓ సంస్థ ప్రతినిధి మధు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సుధీర్‌రెడ్డి నాకు సోదర సమానుడు

కష్టపడే తత్వం గలవాడు : మంత్రి నారా లోకేష్

విశాలాంధ్ర శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి తనకు సోదర సమానుడని, కష్టపడే తత్వం గలవాడని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. రాజమండ్రి లో జరిగిన పార్టీ సమావేశంలో మంత్రి లోకేష్ సుధీర్‌రెడ్డిపై ప్రశంసల వర్షం కురిపించారు. టీడీపీ కోసం నిరంతరం పోరాడుతున్న బొజ్జల సుధీర్‌రెడ్డి వంటి నాయకులే మన బలమని, భవిష్యత్తులో పార్టీని ముందుకునడపించే స్తంభాలని కొనియాడారు. తనకు అక్కాచెల్లెళ్లు, అన్నదమ్ములు లేరని... అన్ని మీరు అని వాసు ని చూసినా, రామ్మోహన్‌నాయుడునుచూసినా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డిని చూసినా అన్నదమ్ముల భావనే వస్తుందని తెలిపారు. పార్టీ కష్టకాలంలో పలు కేసులను ఎదుర్కొని వెనకడుగు వేయకుండా పార్టీకి అండగా నిలిచిన నిజమైన యోధుడని కొనియాడారు. బొజల సుధీర్‌రెడ్డి నాయకత్వం, అంకితభావాన్ని ప్రశంసించారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ రాజమండ్రి వేదికపై మంత్రి నారా లోకేష్ చేసిన వ్యాఖ్యలు నాపై నమ్మకాన్ని, ఆత్మీయతను చాటాయన్నారు. ఇది తనపై మరింత బాధ్యతలను పెంచిందని తెలిపారు. తనకు సొంతంగా అన్నదమ్ములు లేరని, అక్కచెల్లెళ్లు లేరని వాసునిచూసినా... రాముని చూసినా,.. బొజ్జల స్యుధీర్‌రెడ్డిని చూపినా నా సొంతమ్ముని చూసిన భావన వస్తుందని మంత్రి లోకేస్ చెప్పడం తన గుండెను తాకిందన్నారు. మా కుటుంబాన్ని ఇక నారా కుటుంబాన్ని దశాబ్దాలుగావిడదీయరాని అనుబంధం ఉందని తెలిపారు. తనను సోదరునిగా భావించిన లోకేష్ అన్నకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. కష్టకాలంలో కూడా పార్టీ కోసం నిలబడ్డ కార్యకర్తలే నా బలం అని ఆయనిచ్చిన పిలుపులో కొత్త ఉత్సాహాన్ని నింపిందని తెలిపారు. నాయకుడు అంటే శాసించేవాడు కాదు.. ఒక అన్నలా ప్రేమించేవాడనిలోకేష్ అన్న నిరూపించారని బొజ్జలసుధీర్‌రెడ్డి కొనియాడారు.

సిపిఐ రెడ్డమ్మ మృతికి ఘన నివాళి

విశాలాంధ్ర - తిరుపతి రూరల్: మండలం వేదాంత పురం గ్రామపంచాయతీ మార్క్స్ నగర్ కు చెందిన సిపిఐ రెడ్డమ్మ మృతికి సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. శుక్రవారం రాత్రి ఆకస్మికంగా ఆమె మరణించడంతో వార్త తెలుసుకున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు పి.దుర్గా భవాని రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఏ విమల, వి.జయలక్ష్మి, సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి జిల్లా కార్యవర్గ సభ్యులు పెంచలయ్య కే రాధాకృష్ణ నగర కార్యదర్శి జే విశ్వనాథ్ ఆధ్వర్యంలో ఆమె మృతదేహానికి ఎర్రజెండా, పూలమాలలు ఊరేగింపు గా తీసుకెళ్లి ఆమె మృత దేహం పై ఎర్రజెండా ను కప్పి పూల మాలలు వేశారు. ప్రజా గాయకురాలు ఎ విమల , చిన్నం పెంచలయ్య మృతవీరుల పాటలు పాడి ఘనంగా నివాళులర్పించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెడ్డమ్మ సిపిఐ 2009 లో నిర్వహించిన భూ పోరాటంలో భాగస్వామ్యమై ఆనాటి నుండి ఎర్రజెండాను విడిచిపెట్టకుండా తన జీవిత ప్రయాణాన్ని కొనసాగించిందన్నారు తిరుపతి నగరం నడిబొడ్డున ఉన్న అన్నమయ్య సర్కిల్ రైతు బజార్ దగ్గర తోపుడు బండి పై అన్ని రకాల పండ్లు అమ్ముకుంటూ జీవనం సాగించేది ఎన్ని పనులు ఉన్నా ఎంత వ్యాపారం ఉన్నా కమ్యూనిస్టు పార్టీ కార్యక్రమం అని తెలిస్తే బండి కి పట్టగప్పి కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనేదని గుర్తు చేశారు పండ్లు అమ్మగా వచ్చిన రోజువారి ఆదాయంలో అనేకమంది నిరుపేదలకు ఫ్లాట్ ఫారాల మీద ఉన్న అత్యంత దయనీయమైన పేదలకు ఎన్నో రకాల సహాయ సహకారాలు చేసేదని రెడ్డమ్మ గొప్ప మనసున్న మంచి మనిషి అని మానవతావాదని అలాంటి రెడ్డమ్మ అకస్మాత్తుగా చనిపోవడం అత్యంత బాధాకరమని సిపిఐ పార్టీ కి కూడా తీరని లోటని వారు కొనియాడారు రెడ్డెమ్మ మృతదేహానికి నివాళులర్పించిన వారిలో సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు ఎన్ డి రవి ఆర్ బలరాం, కే పద్మనాభరెడ్డి మహేంద్ర , చిన్నం కాలయ్య , ఆర్ రామ్మూర్తి, విజయ, సి రత్నమ్మ, రాము, ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

పల్స్ పోలియో విజయవంతం చేయండి : డిఎంహెచ్ఓ

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: జాతీయ ఇమ్యునైజేషన్ దినోత్సవం (ఎన్ఐడి) సందర్భంగా (నేడు) ఈ నెల 21వ తేదీ (ఆదివారం) నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.వి.బాలకృష్ణ నాయక్ జిల్లా ప్రజలను కోరారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నుంచి ఏర్పాటు చేసిన పల్స్ పోలియో అవగాహన ర్యాలీని ఆయన పచ్చజెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో ఐదేళ్ల లోపు లక్ష్య సాధన చేయవలసిన పిల్లలు మొత్తం 2,59,843 మంది ఉన్నారని తెలిపారు. వీరందరికీ పోలియో చుక్కలు అందించేందుకు జిల్లావ్యాప్తంగా 1,868 పోలియో బూతులు, 84 మొబైల్ బూతులు, 59 ట్రాన్సిట్ బూతులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జిల్లాలో గుర్తించిన 155 హైరిస్క్ ప్రాంతాల్లో ఐదేళ్ల లోపు 2,029 మంది పిల్లలు ఉన్నారని పేర్కొంటూ, వీరందరూ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించుకునేలా ప్రజలు సహకరించాలని కోరారు. డిసెంబర్ 21న పోలియో చుక్కలు వేయించుకోలేని పిల్లల కోసం డిసెంబర్ 22, 23 తేదీల్లో ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. భారతదేశం పోలియో రహిత దేశంగా కొనసాగేందుకు ఈ కార్యక్రమం ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధి కారి డా.శాంతకుమారి,అడ్మినిస్ట్రేటివ్ అధికారి డా. మురళీకృష్ణ, ఇతర వైద్యులు, జిల్లా ప్రోగ్రాం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్వాడీ సేవలకు '5జీ' వేగం.. సాంకేతికతతోనే పారదర్శకత

209 మంది టీచర్లకు స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్

విశాలాంధ్ర - పుత్తూరు: సంక్షేమ పథకాల అమలులో సాంకేతికతను జోడించడం ద్వారా పారదర్శకతను పెంచడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ స్పష్టం చేశారు. శనివారం నగరి ఐసిడిఎస్ కార్యాలయంలో నగరి , నిండ్ర ,విజయపురం మండలాలకు చెందిన 209 మంది అంగన్వాడీ టీచర్లకు ఆధునిక 5జీ స్మార్ట్ ఫోన్లను గౌరవ ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రాల పనితీరును మెరుగుపరచడానికి ఈ ఫోన్లు.ఎంతగానో.దోహదపడతాయన్నారు. ముఖ్యంగా లబ్దిదారుల ముఖ గుర్తింపు ఎఫ్ఆర్ఎస్ ద్వారానే సరకుల పంపిణీ జరుగుతుందని, తద్వారా అవినీతికి ఆస్కారం ఉండదని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ ద్వారా పర్యవేక్షించేలా ఈ కొత్త విధానాన్ని రూపొందించినట్లు ఆయన పేర్కొన్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు మెరుగైన సేవలను అందించడం, పిల్లల పోషణ, బరువు, ఎత్తు కొలతలు వంటి వాటిని నమోదు చేయడంతో పాటు ప్రతి రోజూ బాల సంజీవని, పోషణ్ ట్రాకర్, మాతృవందన యోజన.. తదితర యాప్ ల ఆధారంగా సౌకర్యవంతంగా విధులు నిర్వర్తించాలానే ఆలోచనతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అంగన్వాడి కార్యకర్తలకు, సూపర్వైజర్లకు 5జి మొబైల్ ఫోన్ల పంపిణీ చేయడం జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో సిడిపిఓ , అధికారులు,కూటమి నాయకులు పాల్గొన్నారు .

అపోలో యూనివర్సిటీలో జాతీయ సదస్సు

- దక్షిణాది రాష్ట్రాల నుంచి హాజరైన హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్‌నిపుణులు

విశాలాంధ్ర - చిత్తూరు : ది అపోలో యూనివర్సిటీ, స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో శనివారం ఒకరోజు జాతీయ స్థాయి హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్ సదస్సును విజయవంతంగా నిర్వహించారు. డా. ప్రతాప్ సి. రెడ్డి నాలెడ్జ్ సెంటర్ ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమానికి దక్షిణ భారతదేశంలోని నాలుగు రాష్ట్రాల వివిధ యూనివర్సిటీల నుంచి 150 మందికి పైగా ప్రతినిధులు హాజరయ్యారు.సదస్సును యోగి వేమన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొ. రాజశేఖర్ బెల్లంకొండ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హెల్త్‌కేర్ రంగంలో సమర్థవంతమైన నిర్వహణకు డేటా కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ప్రతి విద్యార్థి నిరంతరం తనను తాను అప్‌డేట్ చేసుకోవాలని సూచించారు. యూనివర్సిటీ సిలబస్‌తో పాటు సర్టిఫికేషన్ కోర్సులు కూడా తప్పనిసరిగా ఉండాలన్నారు. ఆసుపత్రుల్లో డిశ్చార్జ్ ఆలస్యం, ఇన్సూరెన్స్ కో - ఆర్డినేషన్ లోపాల వల్ల రోగులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ఈ సమస్యలన్నిటికీ సమర్థవంతమైన హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్ ద్వారానే పరిష్కారం సాధ్యమని, ఈ దిశగా మేనేజ్‌మెంట్ నిపుణుల పాత్ర ఎంతో కీలకమని ఆయన స్పష్టం చేశారు.అపోలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా. హెచ్. వినోద్ భట్ మాట్లాడుతూ, 1983లో అపోలో హాస్పిటల్స్ ప్రైవేట్ కార్పొరేట్ హెల్త్‌కేర్ రంగంలో ప్రవేశించినప్పుడు ఎన్నో సవాళ్లు ఎదురయ్యాయని తెలిపారు. వాటన్నింటిని అధిగమిస్తూ నేడు అపోలో గ్రూప్ 14 వేల పడకలతో ప్రపంచంలోనే అతిపెద్ద కార్పొరేట్ హాస్పిటల్ గ్రూప్‌గా ఎదిగిందన్నారు. క్యాన్సర్ చికిత్సలో అత్యాధునిక ప్రోటాన్ థెరపీ యూనిట్‌ను భారత్‌లో తొలిసారిగా ఏర్పాటు చేసిన ఘనత అపోలోకే దక్కిందని చెప్పారు. జనరల్ ఎంబిఎకు, హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్‌లో ఎంబిఎకు మధ్య తేడా ఉందని, ఈ రంగంలో నైతిక విలువలు కీలకమని వివరించారు. ఏఐ రాబోయే రోజుల్లో వ్యాధిని గుర్తించిన క్షణాల్లోనే దానికి తగిన మందులను సిద్ధం చేసే స్థాయికి వైద్యం అభివృద్ధి చెందుతుందని చెప్పారు.అపోలో నాలెడ్జ్ సీఈఓ శివరామకృష్ణన్ వెంకటేశ్వరన్ వర్చువల్‌గా మాట్లాడుతూ, ఎంబిఎ కెరియర్‌లో ప్రాక్టికల్ అనుభవం, డిబేటింగ్ నైపుణ్యాలు కీలకమని తెలిపారు. విజన్, వ్యూహాలు ఎంత బలంగా ఉన్నా తాజా డేటా లేకపోతే ఫలితం ఉండదని, కాస్ట్ కంట్రోల్, బడ్జెట్, క్యాష్ ఫ్లో మేనేజ్‌మెంట్‌పై స్పష్టత అవసరమన్నారు. డా. ప్రతాప్ సి. రెడ్డి తన 60వ ఏట భారత్‌లో తొలి కార్పొరేట్ హాస్పిటల్‌ను ప్రారంభించారని, హార్ట్ సర్జరీ కోసం విదేశాలకు వెళ్లలేక ఒక యువకుడు మరణించడంతో ఆయనను ఆ సంఘటన కదిలించిందని, దానితోనే దేశంలో కార్పొరేట్ వైద్యానికి పునాది పడిందని గుర్తు చేశారు. నేడు అపోలో గ్రూప్ దేశవ్యాప్తంగా వేలాది ఫార్మసీలు, 74 అత్యున్నత కార్పొరేట్ హాస్పిటల్స్‌ను నిర్వహిస్తూ అగ్రస్థానంలో ఉందన్నారు.హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ డీన్ ప్రొ. జి.వి.ఆర్.కే. ఆచార్యులు మాట్లాడుతూ, హెల్త్‌కేర్ రంగంలో ఇటీవల జరిగిన వేగవంతమైన మార్పులు, మేనేజ్‌మెంట్ ప్రొఫెష నల్స్ ఎదుర్కొంటున్న సవాళ్లపై వివరించారు. అనంతరం హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్ ప్లేస్‌మెంట్ బ్రోచర్‌ను ఆవిష్కరిం చారు.స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ డీన్ డా. రామయ్య ఇటుమల్ల కన్వీనర్‌గా నిర్వ హించిన ఈ సదస్సులో అతిథులుగా అపోలో నాలెడ్జ్ సిటీ యూని ట్ హెడ్ ఎస్. బాలరాజ్, ప్రొ. డా. ప్రభాకర్, పలువురు డీన్‌లు, అధ్యాపకులు పాల్గొన్నారు. హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్‌లోని నూతన ధోరణులు, సవాళ్లు, అవకాశాలపై విస్తృతంగా చర్చలు జరిగాయి. విద్యార్థులు, పరిశోధకులుచురుకుగాపాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

గువాహటిలో శ్రీవారి ఆలయ నిర్మాణానికి

25 ఎకరాల భూమి కేటాయింపు

- అదనపు భూమి కోసం అస్సాం సీఎంకు లేఖ రాసిన ఏపీ సీఎం
- ఇరువురు సీఎంలకు కృతజ్ఞతలు తెలిపిన టీటీడీ బోర్డు చైర్మన్ బి.ఆర్ నాయుడు

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామివారి వైభవాన్ని భారతదేశంలోనిఈశాన్య రాష్ట్రాలలోమరింత విస్తరించే దిశగా కీలక ముందడుగు పడింది. అస్సాంలోని గౌహతి నగరంలో శ్రీ వేంకటేశ్వర స్వామి దివ్యక్షేత్రం నిర్మాణానికి తొలుత నిర్ణయించిన 10.8 ఎకరాల భూమికి బదులుగా 25 ఎకరాల భూమిని కేటాయించేందుకు అస్సాం ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అస్సాం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య జరిగిన సంప్రదింపుల అనంతరం ఈ కీలక నిర్ణయం వెలువడింది.టీటీడీ ట్రస్ట్ బోర్డు చైర్మన్ బీ.ఆర్.నాయుడు తెలిపిన వివరాల ప్రకారం గౌహతి సమీపంలోని కామ్రూప్ మెట్రోపాలిటన్ జిల్లాలో 10.8 ఎకరాల భూమిని కేటాయించేం దుకు అస్సాం ప్రభుత్వం గతంలోనే అంగీకారం తెలిపింది. అయితే డిసెంబర్ 7న అస్సాం ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి కేకే ద్వివేది టీటీడీ చైర్మన్ బీ.ఆర్. నాయుడుకు లేఖ రాస్తూ గువాహటిలోని గర్భుక్ ప్రాంతంలో ఇప్పటికే ఉన్న శ్రీవారి ఆలయం మరియు సాంస్కృతిక సముదాయం నిర్వాహకుల సూచనలను చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. కామ్రూప్ మెట్రోపాలిటన్ జిల్లాలో టీటీడీ శ్రీ వేంకటేశ్వర ఆలయం నిర్మిస్తే, అక్కడ ఉన్న ఆలయ ప్రయోజనాలకు భంగం కలగవచ్చని వారు అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో శ్రీ వేంకటేశ్వర ఆలయాన్ని అస్సాంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న సిల్చార్ లేదా డిబ్రూగఢ్ నగరాల్లో ఏర్పాటు చేయాలని అస్సాం సీఎం అదనపు ప్రధాన కార్యదర్శి సూచించారు. ఈ విషయాన్ని టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన డిసెంబర్ 18న అస్సాం ముఖ్యమంత్రి డాక్టర్ హిమంత బిశ్వ శర్మకు లేఖ రాశారు. దేశంలోని ప్రతి రాష్ట్రం మరియు కేంద్రపాలిత ప్రాంతంలో కనీసం ఒక శ్రీ వేంకటేశ్వర ఆలయాన్ని స్థాపించడం ద్వారా హిందూ సనాతన ధర్మం, శ్రీ వేంకటేశ్వర స్వామివారి మహిమను విస్తరించాలన్నది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు టీటీడీ యొక్క నిబద్ధతగా ఆ లేఖలో పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ కొత్త రాజధాని అమరావతిలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 25 ఎకరాల భూమిని కేటాయించిన విషయాన్ని అస్సాం ముఖ్యమంత్రికి గుర్తు చేస్తూ, సిల్చార్ లేదా డిబ్రూగఢ్ బదులుగా అస్సాం రాజధాని గువాహటిలోనే టీటీడీకి 25 ఎకరాల భూమి కేటాయించాలని ఏపీ సీఎం కోరారు. ఈశాన్య భారతదేశానికి గౌహతి ప్రధాన కేంద్రంగా ఉన్నందున, భక్తుల సౌకర్యాలు, నిత్య అన్నదానం వంటి ధార్మిక కార్యక్రమాలతో కూడిన దివ్యక్షేత్రాన్ని ఏర్పాటు చేయడానికి సుమారు 25 ఎకరాల భూమిని కేటాయించాలని సిఫార్సు చేశారు. అలాగే ప్రతిపాదిత స్థలంలో అభివృద్ధి కార్యక్ర మాలు చేపట్టేందుకు అస్సాం ప్రభుత్వం ఆర్థిక సహకారం కూడా అందించాలని ఏపీ సీఎం తన లేఖలో పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కోరికకు సానుకూలంగా స్పందించిన అస్సాం ముఖ్యమంత్రి గౌహతిలోనే టీటీడీకి 25 ఎకరాల భూమిని కేటాయించేందుకు సూత్రప్రాయంగా ఆమోదం తెలిపారు. అలాగే ప్రతిపాదిత ప్రాజెక్టు అభివృద్ధి కార్యక్రమాలకు అవసర మైన ఆర్థిక సహాయాన్ని కూడా అందించేందుకు అంగీకరిం చారు. ఈ అంశాన్ని సౌహార్ద పూర్వకంగా పరిష్కరించినందుకు ఆంధ్రప్రదేశ్ మరియు అస్సాం రాష్ట్రాల ముఖ్యమంత్రులకు టీటీడీ చైర్మన్ బీ.ఆర్ నాయుడు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

పంచాయతీల ఆదాయం పెంచుకుందాం: ఎంపీడీవో

విశాలాంధ్ర-తొట్టంబేడు: గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీల ఆదాయం పెంచుకోవడానికి ప్రభుత్వ ఉద్యోగులు సహకరించాలని ఎంపీడీవో సురేంద్రనాథ్ కోరుకున్నారు. తొట్టంబేడు మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం ఈ-గవర్నెన్సు, పంచాయతీల అభివృద్ధికి నిధులు ఎలా సమకూర్చుకోవాలో అనే అంశంపై ఉద్యోగులకు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణకు పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వీఆర్‌ఓలు, సర్వేయర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సురేంద్రనాథ్ మాట్లాడుతూ... గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం రావాలంటే.. గ్రామీణ ప్రాంతాలను బాగా అభివృద్ధి చేయాలన్నారు. ఇందుకోసం కేవలం ప్రభుత్వం మీదనే ఆధారపడకుండా గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధికి అవసరమైన నిధులు సమకూర్చుకోవడానికి వనరులు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇలా చేసినపుడే పల్లెల్లో మౌలిక వసతుల కల్పనకు మార్గం సుగమం అవుతుందన్నారు. ఉద్యోగులు ప్రతి ఒక్కరూ ఈ దిశగా కృషి చేయాలని సురేంద్రనాథ్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవోలు గిరిధర్, భార్గవ్, ఏవో రవి, ఎంవోటీలు వినోద్, వంశీ పాల్గొన్నారు.

విశాలాంధ్ర

ఆదివారం 21, డిసెంబర్ 2025

వేదాంతపురం రెడ్డమ్మ మృతి

విశాలాంధ్ర-వడమాల పేట: వేదాంత పురం (మార్బ్ నగర్) భూ పోరాటం లో ఎర్రజెండా పక్షాన నిలబడి పోరాడి కాలనీ నిర్మాణానికి, కాలనీ అభివృద్ధికి కృషి చేస్తూ చివరి వరకు ఎర్రజెండాను నమ్మి సిపిఐ సభ్యురాలిగా ఉండిన కామ్రేడ్ రెడ్డెమ్మ (సంపూర్ణమ్మ) ఆకస్మికంగా చనిపోవడం చాలా బాధాకరం అని సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి, నగర కార్యదర్శి విశ్వనాథ్ పేర్కొన్నారు. అవిలాల, అంబేద్కర్ కాలనీ (ఎయిర్ బైపాస్ రోడ్డు దగ్గర) మధ్యాహ్నం 2 గంటలకి అంత్యక్రియలు జరిగాయి. రెడ్డెమ్మ మృతికి సంతాపం వారి కుటుంబ సభ్యులకు పార్టీ నేతలు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

టీటీడీకి ఇండియన్ బ్యాంక్ భారీ విరాళం

అలిపిరి చెక్ పోస్ట్ వద్ద లగేజీ స్కానర్ ఏర్పాటు కోసం విరాళం

రూ.37,97,508 డీడీ అధికారులకు అందజేత

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరికి డీడీ అందించిన బ్యాంకు ప్రతినిధులు తిరుమల శ్రీవారి దర్శనార్థం విచ్చేసే భక్తుల భద్రతను మరింత పటిష్ఠం చేసేందుకు ఇండియన్ బ్యాంక్ ముందుకు వచ్చింది. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)కు రూ. 37,97,508 విరాళాన్ని అందజేసింది. అలిపిరి చెక్ పోస్ట్ వద్ద భక్తుల లగేజీని తనిఖీ చేసేందుకు అత్యాధునిక సెక్యూరిటీ స్కానర్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఈ నిమిత్తం ఇండియన్ బ్యాంక్ ఈ విరాళాన్ని అందించింది. తిరుమలలోని టీటీడీ అదనపు ఈవో క్యాంపు కార్యాలయంలో ఇండియన్ బ్యాంక్ ఫీల్డ్ మేనేజర్ ప్రణేశ్ కుమార్, రూ.37,97,508 డీడీని టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ బ్యాంక్ జోనల్ మేనేజర్ ఎం.సెల్వరాజ్, డిప్యూటీ జోనల్ మేనేజర్ ఇందిరా, తిరుమల బ్రాంచ్ మేనేజర్ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధాతథంగా కొనసాగించాలి

గూడూరు సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జి.శశి.కుమార్.

విశాలాంధ్ర-గూడూరు: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పు సవరణల బిల్లుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపి , పార్లమెంట్ సాక్షిగా జాతిపిత ను ఘోరంగా అవమానించిందని గూడూరు సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జి.శశి కుమార్ పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఉపాధి దెబ్బతీయడానికి, గ్రామీణ వ్యవసాయ కార్మికులకు పని లేకుండా చేయడానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా ఈనెల 22న గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీఐ జిల్లా కార్యదర్శి పి.మురళి, బి.కె.ఎం.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ హాజరు కానున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు పాల్గొని ధర్నా ను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్, సీపీఐ చిల్లకూరు మండల కార్యదర్శి రమేష్, ఇన్సాఫ్ నాయకులు జమాలుల్లా, గోపాలయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో సొంత ఆదాయ వనరులు సృష్టించాలి

ఎంపిడిఓ మధుసూదన్ రావు

విశాలాంధ్ర-గూడూరు: గ్రామీణ ప్రాంతా ల్లో ఆస్తి, ఇతర పన్నులతో పాటు సొంతంగా పంచాయతీలకు ఆదాయా లను సృష్టించుకోవాలని గూడూరు ఎంపి డిఓ మధుసూదన్ రావు పేర్కొన్నారు. గూడూరు మండల ప్రజా పరిషత్ కార్యాల యంలో పంచాయతీ కార్యదర్శులు, విఆర్వోలు, సచివాలయ సిబ్బందికి గ్రామ పంచాయతీలలో సొంత ఆదాయ వనరులు పెంపొందించుకోవాలి అనే అంశం పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో సొంత ఆదాయ వనరులైన పన్నులు, ఇతర మార్గాల ద్వారా ఆదాయం సమకూర్చుకొని గ్రామాల ను అభివృద్ధి చేయాలన్నారు.ఆదాయ వనరులు సమకూర్చుకోవడానికి చట్టాల గురించి తెలుసుకోవాలన్నారు. పంచాయతీల అభివృద్ధికి ఆదాయ వనరులు దోహద పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ మోహన్, పంచాయతీ కార్యదర్శులు, వి.ఆర్వోలు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరి కృషి అవసరం

వైద్యాధికారిణి డాక్టర్ కుసుమ

విశాలాంధ్ర-చంద్రగిరి: పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరి కృషి అవసరమని కొటాల ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యాధికారిణి డాక్టర్ ప్రియాంక పేర్కొన్నారు. నేడు చంద్రగిరి మండలంలో జరిగే పల్స్ పోలియో కార్యక్రమంలో పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. నేడు అనగా ఆదివారం చంద్రగిరి మండల వ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి సంబంధించిన వివరాలు వెల్లడించారు. మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులు మరియు ఏర్పాటు చేసిన ప్రత్యేక కేంద్రాలలో పోలియో చుక్కలు వేయబడుతుందని పేర్కొన్నారు. 0 నుండి 5 ఏళ్ల లోపు వయస్సు ఉన్న పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు.చంద్రగిరి మండలంలో సుమారు 4,500 నుండి 5,000 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయడమే లక్ష్యంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామన్నారు. గతంలో వేయించినప్పటికీ, ఆదివారం జరిగే కార్యక్రమంలో మళ్లీ వేయించడం అవసరమని తల్లిదండ్రులు తమకు దగ్గరలోని అంగన్వాడీ కేంద్రాలు, పోలింగ్ బూతుల వద్దకు వెళ్లి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని డాక్టర్.ప్రియాంక, డాక్టర్ కుసుమ ఓ ప్రకటనలో కోరారు.

తిరుమలలో పల్స్ పోలియోపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: తిరుమలలో శనివారం పల్స్ పోలియో అవగాహన ర్యాలీని ఎస్వీ హైస్కూల్ నుండి బాలాజీ నగర్ వరకు నిర్వహించారు.ఐదేళ్లలోపు పిల్లలకు డిసెంబర్ 21వ తేదీ ఆదివారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు తిరుమలలోని వివిధ ప్రాంతాల్లో పల్స్ పోలియో చుక్కలు వేస్తారు. దీనిపై అవగాహన కల్పించేందుకు అశ్విని ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ ఇంఛార్జ్ డాక్టర్ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎస్వీ హైస్కూల్ హెడ్ మాస్టర్ కిషన్, ఇతర ఆసుపత్రి సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యర్థాలను సంపదగా మార్చండి

స్వచ్ఛ చిత్తూరు కోసం కలిసికట్టుగా కృషి చేద్దాం

ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పిలుపు

విశాలాంధ్ర-చిత్తూరు: వ్యర్థాలను సంపదగా మార్చాలని, నగరంలో వివిధ రకాల వ్యర్థాలను సేకరించేవారు సంఘటితమై, నగరపాలక సంస్థతో సమన్వయం చేసుకొని ప్రభుత్వ సాయంతో వ్యాపారులుగా మారాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం చిత్తూరు నగరపాలక కార్యాలయంలో పర్యావరణ రంగంలో ఉపాధి అవకాశాలు అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా నగరంలో ఇనుము, చెత్త కాగితాలు, ప్లాస్టిక్, ఈ- వేస్ట్ వంటి వ్యర్థాలను సేకరించే వ్యక్తులతో మాట్లాడారు. వారి రోజువారి జీవన విధానం, వ్యర్థాల సేకరణ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.వ్యర్థాల సేకరణను పర్యావరణ హితంగా చేపడుతూ. వ్యాపారులుగా మారాలన్నారు. రోజువారి వ్యర్థాల సేకరణలో భాగంగా నగరపాలక సంస్థ, ఎన్జీవో, డ్వాక్రా సంఘాలతో సమన్వయం చేసుకొని ముందుకు సాగాలన్నారు. ఇందుకోసం నగరపాలక సంస్థ, ప్రభుత్వం సహాయం చేస్తుందన్నారు. అందరూ కలిసి చిత్తూరును స్వచ్ఛ చిత్తూరుగా మార్చేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర కమిషనర్ నరసింహ ప్రసాద్ మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, సహాయ కమిషనర్ ఎ ప్రసాద్, ఎంహెచ్వో డా. లోకేష్, మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ గోపాలకృష్ణ, కార్పొరేటర్లు, స్థానిక నాయకులు నగరపాలక అధికారులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

విశాలాంధ్ర-చిట్టమూరు: ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ ప్రాంగణం మరియు పరిసరాలను శుభ్రపరిచి పరిశుభ్రత ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు స్వచ్ఛతను దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. చెత్తను వేరు చేసి వేయడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ద్వారా ఆరోగ్యకరమైన వాతావరణాన్ని సాధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, సిబ్బంది పాల్గొని స్వచ్ఛ ఆంధ్ర లక్ష్య సాధనకు తమ వంతు కృషి చేసేందుకు ముందుంటామని ప్రతిజ్ఞ చేశారు.

వాహన తనిఖీల్లో పట్టుబడ్డ ఎర్రచందనం దుంగలు

ముగ్గురు స్మగ్లర్లు అరెస్టు - కారు, మోటార్ బైక్ స్వాధీనం

విశాలాంధ్ర-రేణిగుంట: రైల్వే కోడూరు రహదారిలో వాహన తనిఖీలు చేస్తుండగా కారులో రవాణా చేస్తున్న 12 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని, ముగ్గురు స్మగ్లర్లను టాస్క్ ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. వీరి నుంచి కారు, పైలట్ గా ఉపయోగిస్తున్న బైక్ ను సీజ్ చేశారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ శ్రీనివాస్ అధ్వర్యంలో. ఎఎస్పీ జె. కులశేఖర్ పర్యవేక్షణలో డీఎస్పీ ఎండీ షరీఫ్ మార్గ నిర్దేశకత్వంలో ఆర్ఐ సాయి గిరిధర్ కు చెందిన ఆర్ ఎస్ఐ లింగాధర్ టీమ్ ఎఫ్బీఓ పి. చెంగలరాయుడుతో కలసి శనివారం తెల్లవారు జాము నుంచి రైల్వే కోడూరు రోడ్డులో ఉన్న ఆంజనేయపురం ఫారెస్ట్ చేక్ పోస్టు వద్దకు చేరుకుని వాహన తనిఖీలు చేపట్టారు. సుమారు 5 గంటల ప్రాంతంలో ఒక బైక్ లో ఒక వ్యక్తి వచ్చి, పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేశారు. అతన్ని పట్టుకోగా, వెనకే వస్తున్న కారు తప్పించుకునేందుకు ప్రయత్నించింది. దీంతో కారును చుట్టుముట్టే ప్రయత్నం చేయగా, డ్రైవరు కారును తప్పించబోయి అక్కడే ఆగి ఉన్న లారీని ఢీ కొన్నాడు. దీంతో కారు ముందు భాగం ధ్వంసమయ్యింది. కారులోని కొందరు వ్యక్తులు దిగి పారిపోసాగారు. అయితే టాస్క్ ఫోర్సు పోలీసులు వారిని వెంబడించి ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. కారులో చూడగా అందులో 12 ఎర్రచందనం దుంగలు లభించాయి. వాహనాలు, ముగ్గరు స్మగ్లర్లతో సహా ఎర్రచందనం దుంగలను తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ కు తరలించారు. పట్టుబడిన వారిలో ఒకరు రేణిగుంటకు చెందిన వ్యక్తి కాగా, మరో ఇద్దరు తమిళనాడు సేలం జిల్లాకు చెందిన వారిగా గుర్తించారు. అరెస్టు చేసిన వారిని డీఎస్పీ వీ.శ్రీనివాసరెడ్డి, ఎసీఎఫ్ జె. శ్రీనివాస్ విచారించగా, ఎస్ఐ సీహెచ్ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

న్యాక్ పేరుతో జరిగిన నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపించాలి

ఎఐఎస్ఎఫ్ యూనివర్సిటీ ఇన్‌ఛార్జి చిన్న

విశాలాంధ్ర-వడమాలపేట: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం నందు 2023 సంవత్సరం చివరిలో న్యాక్ కమిటీ పేరుతో పెద్ద ఎత్తున నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని తక్షణమే దానిపై విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ ఎస్వియు ఇంచార్జ్ చిన్న శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఆచార్య టాటా నర్సింగరావుకి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా చిన్న మాట్లాడుతూ న్యాక్ పేరుతో ఇంజనీరింగ్ సెక్షన్ నుండి దాదాపు నాలుగు కోట్ల రూపాయలు నామినేటెడ్ పద్ధతుల్లో పనులు చేశారని, అయితే ఆ పనులు వాస్తవ రూపంలో అయినా ఖర్చులకి యూనివర్సిటీ నుంచి తీసుకున్న నిధులకు పొంతన లేదని ఐదు లక్షల రూపాయలు ఖర్చు అయితే పది లక్షల రూపాయలు నిధులు తీసుకున్నారని ఆవెదన వ్యక్తం చేశారు. మొత్తంగా కోటిన్నర రూపాయలు విలువ గలిగిన పనులు చేసి నాలుగు కోట్ల రూపాయలు నిధులు దండుకున్నారని తెలిపారు. న్యాక్ కమిటీ కన్వీనర్ గా ఉన్న ఆచార్య శ్రీనివాసులు రెడ్డి మరియు ఆ కమిటీలోని ఇతర ఆచార్యుల ద్వారా మూడు కోట్ల రూపాయలు ఖర్చు చేశారు, అయితే ఇందులో శ్రీనివాసులు రెడ్డి చేసినటువంటి ఖర్చులు వాస్తవానికి దూరంగా ఉన్నాయని శ్రీనివాసులు రెడ్డి ద్వారా జరిగిన ఖర్చులలో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని తెలిపారు. మరో రెండు కోట్ల రూపాయలు వివిధ రకాలైన అదనపు ఖర్చులు చేశారు. ఈ ఖర్చులపై విచారణ జరిపించి వాస్తవాలు వెలికి తీసి దుర్వినియోగానికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకొని వారి దగ్గర నుంచి ఈ సొమ్మును రికవరీ చేయాలని కోరారు. అధికారులు స్పందించకపోతే విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకొని వెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసింహులు, ఇక్బాల్, రవి,శశి, కిషోర్, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

సంపద సృష్టిలో ప్రజలను భాగస్వాములను చేయాలి

ఆర్థిక వనరుల పెంపు శిక్షణలో ఎంపీడీవో చంద్రశేఖర్

విశాలాంధ్ర-సత్యవేదు: పంచాయతీల ఆర్థిక పరిస్థితి మెరుగు కోసం సంపద సృష్టిలో ప్రజలను భాగస్వామ్యం చేయాలని సత్యవేడు ఎంపీడీవో చంద్రశేఖర్ సూచించారు.శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ ఆర్థిక వనుల పెంపు,స్వామిత్వ సర్వేపై పంచాయతీ సెక్రటరీలకు,సచివాలయ సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ పంచాయతీల ఆర్థిక పరిస్థితి పెంచుకోవడానికి సరైన ఆర్థిక ప్రణాళిక అవసరమన్నారు. ఇందులో భాగంగానే ఉత్పాదకత పెంచడం, పెట్టుబడులు, పొదుపు అలవాట్లు, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవడం ముఖ్యమన్నారు.దీనివల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పటిష్టపడి ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయి అన్నారు.ఈ నేపథ్యంలోనే ప్రజలకు డబ్బు నిర్వహణ, అప్పుల నిర్వహణ వంటి అంశాలపై అవగాహన కల్పించాల్సి ఉందన్నారు. ఇక స్వామిత్వ సర్వేను వేగవంతం చేయాలని కోరారు. మండలంలో ప్రతి పంచాయతీలను గృహాలకు సంబంధించి కొలతలు తీసి స్వర్ణ పంచాయతీ పోర్టల్లో అప్లోడ్ చేయాలి అన్నారు. కొలతలు తీసే సమయంలో గృహ యజమానుల వద్ద డాక్యుమెంట్ ఉంటే పరిశీలించి తదనుగుణంగా ముందుకు వెళ్లాలన్నారు. కొలతల్లో ఎక్కడైనా అభ్యంతరాలు ఉంటే వాటిని కూడా క్షేత్రస్థాయిలో సర్వేయాల్లో చూడాలన్నారు. స్వామిత్వ ఆధారంగానే ఆస్తులకు సంబంధించిన హక్కు పత్రాలను కూడా ప్రభుత్వం గృహ యజమానులకు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ పరిపాలన అధికారి త్రివిక్రమరావు, సత్యవేడు పంచాయతీ సెక్రెటరీ మునిరవికుమార్, వీఆర్వోలు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సర్వేయర్లు పాల్గొన్నారు.

విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర-గంగాధర నెల్లూరు: యువజన సర్వీసుల శాఖ మరియు నిఘమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక జీడి నెల్లూరు జడ్పీ హైస్కూల్ నందు మత్తు పదార్థాలు, చరవాణి వినియోగం మరియు మానసిక ఆరోగ్యంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిఘమా ఫౌండేషన్ కోఆర్డినేటర్ హరీష్ అధ్యర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా కోఆర్డినేటర్ చిరంజీవి చరవాణి వ్యసనం వల్ల వచ్చే దుష్పలితాలు, అనారోగ్యం గురించి వివరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గురు ప్రకాష్ మానసిక ఆరోగ్యం పై అవగాహన మరియు ఆరోగ్య సూత్రాలు గురించి తెలియజేశారు. మహిళ పోలీస్ రత్నమ్మ మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్ప లితాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ఉపాధ్యాయులు దేవరాజులు రెడ్డి, గోవింద్ రెడ్డి ఇతర ఉపాధ్యాయులు, నిఘమా ప్రతినిధులు సాయి ధనుష్, గిరీష్ పాల్గొన్నారు.

స్వర్ణాంధ్రగా మార్చడానికి సహకరించాలి

విశాలాంధ్ర-పుత్తూరు: చెత్తాచెదారాన్ని సేంద్రియ ఎరువులుగా, ప్లాస్టిక్‌ను పునర్వినియోగ వస్తువులుగా మార్చి ఆదాయ వనరులుగా మార్చుకోవాలని డాక్టర్ బి.చంద్రమౌళి అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతినెల మూడవ శనివారం ప్రతిష్టాత్మకంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. డిసెంబర్ నెల మూడవ శనివారం పర్యావరణంతో ఉపాధి అవకాశాలు అనే అంశాన్ని ఆధారంగా చేసుకొని స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ సందర్భంగా శనివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పుత్తూరులో ఏర్పాటు చేసినటువంటి స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర సభలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. చంద్రమౌళి మాట్లాడుతూ చెత్త ప్లాస్టిక్ మొదలైన వ్యర్థాలను తొలగించి రాష్ట్రాన్ని పరిశుభ్రంగా మార్చి రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా మార్చుడానికి అందరూ సహకరించాలని కోరారు. డిసెంబర్ మూడవ శనివారం పర్యావరణం ద్వారా అవకాశాలు అనే ముఖ్యాంశంపై జరిగిన స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో పర్యావరణాన్ని సక్రమంగా వినియోగించు కొని కుటుంబానికి ఒక పారిశ్రామికవేత్తగా తయారు కావాలన్నారు. అనంతరం కళాశాల ఆవరణలో ఉన్నటువంటి పిచ్చి మొక్కలను, ప్లాస్టిక్ వ్యర్థాలను, చెత్తను విద్యార్థులు తొలగించి శుభ్రం చేశారు వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మన్యం నరసింహులు, స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కన్వీనర్ డాక్టర్ సి. వెంకట కృష్ణయ్య, ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ కే. శ్రీనివాసులు, ఐక్యు ఏసి కన్వీనర్ డాక్టర్ పి.సృజన, రెడ్ రిబ్బన్ క్లబ్ కన్వీనర్ డాక్టర్ షర్మిల, డాక్టర్ పి.హరిబాబు, డాక్టర్ జై. కోటేశ్వరరావు, తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆంధ్రలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

పొలకల పంచాయతీ ఉప సర్పంచ్ బత్తల సురేంద్రనాయుడు

విశాలాంధ్ర-పూతలపట్టు: ఐరాల మండలం పోలకల గ్రామం పంచాయతీలో శనివారం ఉదయం 09 గంటలకు ఉప సర్పంచ్ బత్తల సురేంద్ర నాయుడు ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ స్వచ్ఛ దివాస్ కార్యక్రమం ప్రతినెల మూడవ శనివారం గ్రామపంచాయతీ నందు పరిశుభ్రత పారిశుధ్యంపై గ్రామస్తులకు అవగాహన కల్పించి ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఉంటేనే స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆంధ్ర సాధ్యమవుతుందని ఆయన ప్రజలకు తెలియజేశారు. ఉప సర్పంచ్ బత్తల సురేంద్ర నాయుడు పంచాయతీ సెక్రెటరీ నిర్మలాదేవి ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణమూర్తి డిజిటల్ అసిస్టెంట్ ఆశ వర్కర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలోని డిఆర్‌డబ్ల్యు కళాశాలలో రోటరాక్ట్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం శివాలయం, ఆల ఘనాధ స్వామి దేవాలయం వద్ద వృద్ధులకు దుప్పట్లు, ఆహార పొట్లాలను అందచేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సేవా దృక్పథాన్ని అలవరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో కలశాల ప్రిన్సిపాల్ హనంత రావు, వైస్ ప్రిన్సిపాల్ గాయత్రి, లెక్చరర్ నాగలక్ష్మి, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో కార్యాలయం వద్ద స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్

విశాలాంధ్ర-కార్వేటినగరం: మండల పరిషత్ కార్యాలయ ఆవరణము మూడవ శనివారంలో భాగంగా ఎంపీడీవో టి.చంద్రమౌళి మరియు డిప్యూటీ ఎంపిడిఓ మధుసూదన్ మరియు పారిశుద్ధ్య సిబ్బందితో పారిశుద్ధ్య పనులు చేపట్టడమైనది. పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవటం ద్వారా అనారోగ్యం బారిన పడకుండా ఉండవచ్చునని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీలో ప్రతి మూడవ శనివారము తప్పకుండా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని పంచాయతి కార్యదర్శులను ఆదేశించారు. అనంతరం అందరికీ చేత ప్రతిజ్ఞ చేయించారు. పంచాయతీ కార్యదర్శులు కోఆర్డినేటర్ ఏకాంబరం, కార్మికులు పాల్గొన్నారు.

సులభ దర్శనానికి ఏర్పాట్లు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: దేవదాయశాఖ ఆదేశాలతో శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి భక్తుల సేవలో తరిస్తున్నారు. స్వామి, అమ్మవార్ల దర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఆలయ ప్రాంగణంలోని త్రినేత్ర అతిథి గృహం సమీపంలో ప్రత్యేక కౌంటరు అందుబాటులోకి తెచ్చారు. ఈ కౌంటరు వద్ద స్వామి, అమ్మవార్ల సేవకులకు బాధ్యతలు అప్పగించారు. స్వామి, అమ్మవార్ల సేవకు వచ్చే భక్తులు ఈ కౌంటరు వద్ద సంప్రదిస్తే... వారికి కావాల్సిన సేవలు గురించి వివరిస్తారు. ఏ సేవలు ఎలా చేయాలో... ఆ టికెట్ల వివరాలు వారు తెలియచేస్తారు. ఇక్కడ ఉన్న సేవకులు మనమిత్ర యాప్ ద్వారా ముక్కంటి ఆలయంలో సేవలు, దర్శనం, ప్రసాదం, వసతి వంటి వివరాలను తెలియచేస్తారు. ఈ యాప్ ద్వారానే భక్తులు తమకు అవసరమైన సేవలు పొందవచ్చు. గతంలో ముక్కంటి ఆలయానికి వచ్చే భక్తులు ఇలాంటి వివరాలు తెలుసుకోవడానికి అనేక ఇబ్బందులు పడేవారు. అయితే దేవదాయశాఖ అందుబాటులోకి తెచ్చిన మనమిత్ర యాప్... ఈవో బాపిరెడ్డి తీసుకున్న నిర్ణయం వలన ముక్కంటి భక్తులు సులభంగా ఈ సమాచారం తెలుసుకోగలుగుతున్నారు. ఈ అవకాశం భక్తులు వినియోగించుకోవాలని ఆలయ అధికారులు కోరుతున్నారు.

స్వచ్ఛభారత్-స్వచ్ఛ దివాన్‌లో సీఐ గోపి

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టు నియోజకవర్గం పూతలపట్టు మండలంలో శనివారం ఉదయం 09 గంటలకు స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పూతలపట్టు మండలంలోని పూరవీదులలో పూతలపట్టు సిఐ గోపి సచివాలయం పరిధిలో వీధుల యందు చెత్తను ఊడవడం జరిగినది. పరిశుభ్రత పారిశుధ్యం పై గ్రామస్తులకు అవగాహన కల్పిస్తూ ప్రతి ఇంటి నుంచి ఒక్కొక్కరి బాగా స్వామ్యం ఉంటేనే స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆంధ్ర సాధ్యమవుతుందని పర్యవరాలతోనే ఆరోగ్య కరమైన భవిష్యత్తు అని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ మండల కన్వీనర్ చంద్రమౌళి, పూతలపట్టు సర్పంచ్ మాసిలామణి, ప్రజా ప్రతినిధులు సచివాలయం సిబ్బంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

హెల్మెట్ పై వాహనదారులకు అవగాహన

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టుమండలం హైవే నందు నయారా పెట్రోల్ బంకు వద్ద వాహనదారులకు హెల్మెట్ పై అవగాహన కల్పించడం జరిగినది హెల్మెట్ పై అవగాహన కార్యక్రమ పూతలపట్టు మండలం నయారా పెట్రోల్ బంక్ వద్ద నిర్వహించడం జరిగినది. ఇందులో భాగంగా పెట్రోల్ బంకుకు వచ్చి పోయే వాహనచోదకులకు హెల్మెట్ యొక్క ఆవశ్యకత ఉపయోగాలు గురించి అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమం నందు పూతలపట్టు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

పంచాయతీ కార్యదర్శులకు డిజిటల్ అసిస్టెంట్లకు శిక్షణ

విశాలాంధ్ర-కార్వేటినగరం: గ్రామ పంచాయతీ సొంత ఆదాయ వనరుల పై పంచాయతీ కార్యదర్శులకు, డిజిటల్ అసిస్టెన్స్ కు మరియు ఇంజినీరింగ్ అసిస్టెన్స్‌కు మండల స్థాయిలో శిక్షణా కార్యక్ర మం శనివారం నిర్వహించడం జరిగింది. పై శిక్షణా కార్యక్రమంను ఉద్దేశించి, ఎం.పి.డి.ఓ. టి.చంద్ర మౌళి, డిప్యూటీ ఎం.పి.డి.ఓ బి.వి మధుసూదన్ మరియు డిప్యూటీ ఎంపిడిఓ సౌజన్య మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అభివృద్ధి చెందాలంటే సొంత వనరులను సక్రమంగా వినియోగించుకోవాలని, పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. పంచాయతీలో ఎవరు చెప్పే ప్రత్యేకత చూపాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండేటట్లు చేపట్టాలన్నారు.

IN THE COURT OF I SPL SMALL CAUSES JUDGE AT CHENNAI
M.P.No. 4/2025
In M.C.O.P.No. 853/2024
M/s Go-Digit General Insurance Co. Ltd. ...Petitioner/2nd Respondent
-V/s-
S. Sivamma And others ...Respondents
Notice to the Respondent No.3
R3) Mr. Ramesh Babu. V
Marasa Sarovar Premiere, Tirupathi
12th Cross, Karakambadi Road,
Upadhaya Nagar, Madhavpuram,
Thirupathi, Andrapradesh – 517507.
In the above said cases, The petitioner/2nd Respondent has filed a petition Under Order 1 Rule 10(2) of C.P.C. to implead Mr. Ramesh Babu. V, 3rd Respondent in M.P.No. 4/2025 and 3rd Respondent in the main MCOP. The Hon'ble I SPL Small Causes Judge was pleased to order notice to you returnable by 29.01.2026.
Take notice and appear before the Hon'ble I SPL Small Causes Judge at Chennai on 29.01.2026 at about 10:30 a.m., failing which the matter will be disposed of in your absence.
S.STANLEY JOHN, Advocate,
Counsel for Petitioner/2nd Respondent,
No. 140, M.K.Amman Koil Street,
Mylapore, Chennai – 600004.
Ph.9381008407

నోటీసు
ఒంగోలు 7వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
IA NO 475/2025 / MVOP NO 44/2021
కోవూరి అంకమ్మా రావు .... పిటిషనర్
వర్సెస్
చేదం రామప్రసాద్ వగైరా... రెస్పాండెంట్లు
To
R4) గిరిజా శంకర్ రాచనయని
S/o వెంకటరమణ, డోర్ నెంబర్ 16- 4- 25, రైల్వే కాలనీ,తిరుపతి, చిత్తూరు జిల్లా.
పై తెలిపిన పిటిషనరు పై తెలిపిన కోర్టు వారి ఎదుట పై తెలిపిన నెంబరు పిటిషనులో MVOP 44/2021 కేసు నందు మిమ్మల్ని నాలుగో రెస్పాండెంట్ గా చేర్చమని పిటిషను దాఖలు చేసుకొని యున్నాడు సదరు పిటిషను మీ నోటీసు నిమిత్తం పై తెలిపిన కోర్టు వారి ఎదుట తేది 06-01-2026కి వాయిదా అయియున్నది ఇందు విషయమై మీకు ఎలాంటి అక్షేపణలు వున్నను మీరు పై తెలిపిన కోర్టు వారి ఎదుట పై తెలిపిన తేదీన ఉదయం గం 10.30 నిమిషాలకు హాజరు పడి మనవి చేసుకోవలసినది లేని యెడల మీ పరోక్షమునందు పై పిటీషన్ను తీర్మానించెదరు అని తెలియపరచడమైనది
కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా తేది 06-01-2026
గొట్టిపాటి శ్రీనివాసరావు
పిటిషనరు తరపు న్యాయవాది
ఒంగోలు ప్రకాశం జిల్లా

ఏపీఎస్‌పిడిసిఎల్ సంస్థ శక్తి పొదుపు ప్రదర్శనలో విశ్వం హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

విద్యార్థుల స్టాళ్లను సందర్శించిన తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

విశాలాంధ్ర-తిరుపతి: ఆంధ్రప్రదేశ్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ సీఎండీ శివ శంకర్ లోతేటి ఆధ్వర్యంలో తిరుపతిలో రెండు రోజుల పాటు నిర్వహించిన శక్తి పొదుపు ప్రదర్శనలో జీవకోన లోని విశ్వం హై స్కూల్ విద్యార్థులు చురుకుగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో విశ్వం హై స్కూల్ విద్యార్థులు రూపొందించిన డ్రోన్ సాంకేతికత, విద్యుత్ శక్తి పొదుపుకు సంబంధించిన నమూనాలు, ఆధునిక శాస్త్రీయ ఆవిష్కరణలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రదర్శనను సందర్శించిన తిరుపతి శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు, ఆంధ్రప్రదేశ్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ సీఎండీ శివ శంకర్ లోతేటి విశ్వం హై స్కూల్ విద్యార్థులు ఏర్పాటు చేసిన స్టాళ్లను ప్రత్యేకంగా పరిశీలించి, చిన్న వయసులోనే శక్తి పొదుపు మరియు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కలిగి ఉండటం అభినంద నీయమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో అప్పస్వా రాయలసీమ జోన్ అధ్యక్షులు, విశ్వం స్కూల్స్ చైర్మన్ డా. ఎన్.విశ్వనాథ రెడ్డి పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, పరిశోధనాత్మక ఆలోచనలు పెంపొందించడమే విశ్వం విద్యాసంస్థల ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థ నిర్వహించిన ఈ శక్తి పొదుపు ప్రదర్శన విద్యార్థుల్లో విద్యుత్ వినియోగంపై అవగాహన పెంపొందించడంలో కీలకంగా నిలిచిందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాల్లో విశ్వం హై స్కూల్ విద్యార్థులు చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహిస్తామని పాఠశాల యాజమాన్యం వెల్లడించింది.

ఎంఎస్ఎంఈ ఉచిత వెండర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: తిరుపతి జిల్లాలోని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) యజమానుల కోసం రెండు రోజుల పాటు ఉచితంగా వెండర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (వీడీపీ) నిర్వహించనున్నట్లు ఎంఎస్ఎంఈ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఏపీ ఎంఎస్ఎంఈ టోల్ రూమ్%-%హైదరాబాద్ (సీఐటీడీ), ఏపీ ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగనుందని, డిసెంబర్ 23, 24 తేదీల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు, తిరుపతి, తిరుచానూరులోని లెమన్ ట్రీ హొటల్‌లో ఈ శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, ఎంఎస్ఎంఈ యజమానులకు ప్రభుత్వ కొనుగోలు అవకాశాలు, జిఈఎం పోర్టల్‌లో నమోదు విధానం, ట్రేడ్స్ ప్లాట్‌ఫారమ్‌పై అవగాహనతో పాటు ఫైనాన్స్ సౌకర్యాలపై సమాచారం అందించనున్నట్లు తెలిపారు. అలాగే ఎంఎస్ఎంఈ యజమానులు తమ ఉత్పత్తులను ప్రదర్శించుకునేందుకు ఉచిత స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మొత్తం 20 స్టాళ్లు మాత్రమే అందుబాటులో ఉండగా, ముందుగా నమోదు చేసుకున్న వారికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనుటకు ఎటువంటి ఫీజు లేదని, రెండు రోజులు పూర్తిగా హాజరైన వారికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు తెలిపారు. ఉచిత నమోదు చివరి తేదీ డిసెంబర్ 22గా పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన ఎంఎస్ఎంఈ యజమానులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఎస్ఎంఈ, సిఐటిడి ప్రిన్సిపల్ డైరెక్టర్ డాక్టర్ విజయ్ కృష్ణ కాంత్ ఆ ప్రకటనలో కోరారు.

పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం.. అందులో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం అవ్వాలని కోరుతున్నా

ఎమ్మెల్యే పులివర్తి నాని



విశాలాంధ్ర-చంద్రగిరి: పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దామని అందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నియోజకవర్గంలో 100 శాతం పల్స్ పోలియోను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పులివర్తి నాని పేర్కొన్నారు. డిసెంబర్ 21న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమంపై అధికారులకు మార్గదర్శకాలు జారీ చేసారు. నియోజకవర్గంలోని ప్రతి పల్లె, ప్రతి వార్డులో ఉన్న 0 నుండి 5 ఏళ్ల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు అందేలా చూడాలన్నారు ఒక్క బిడ్డ కూడా మిగిలిపోకుండా వైద్యాధికారులు, ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు సమన్వయంతో పనిచేయాలని పోలియో కేంద్రాలకు వచ్చే తల్లిదండ్రులు, పిల్లలు ఎండకు ఇబ్బంది పడకుండా షామియానాలు, కుర్చీలు మరియు చల్లని తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని సూచించారు. కేంద్రానికి వచ్చే ప్రజలను గౌరవంగా పలకరించి, వారికి అవసరమైన సమాచారాన్ని అందిస్తూ ఆప్యాయంగా పోలియో చుక్కలు వేయాలని వైద్యార్థకారులను ఆదేశించారు. డిసెంబర్ 21న ఏదైనా కారణం చేత కేంద్రాలకు రాలేని వారి కోసం, ఆరోగ్య సిబ్బంది డిసెంబర్ 22 మరియు 23 తేదీలలో ప్రతి ఇంటికీ వెళ్లి పిల్లలను గుర్తించి పోలియో చుక్కలు వేయాలని నాని పేర్కొన్నారు. ఈ బృహత్తర కార్యక్రమంపై గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కల్పించి, విజయవంతం చేయడంలో కూటమి నాయకులు, కార్యకర్తలు కూడా క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. పిల్లల బంగారు భవిష్యత్తు కోసం ప్రతి తల్లిదండ్రులు బాధ్యతగా పోలియో చుక్కలు వేయించాలి. ఒక్క బిడ్డ కూడా మిగిలిపోకూడదు - పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం" అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని నాని అధికారులను కోరారు.

కళ్యాణ వెంకన్న ఆలయంలో వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లు

ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో తిరుమల తరహాలో ప్రతి ఏటా వైకుంఠ ఏకాదశి వేడుకలను నిర్వహిస్తుంటారు.అందులో భాగంగా ఈనెల 30వ తేదీన వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని ఆలయంతో పాటు గ్రామ పరిసరాల్లో ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తున్నారు.ఇప్పటికే ఆలయ పరిసరాల్లో పనులు ప్రారంభం చేయగా వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లుపై ఉత్సవ కమిటీ సభ్యులు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు.స్వామి దర్శనార్థం వచ్చే భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించేలా వివిధ రకాల పుష్పాలంకరణలు, విద్యుత్తు వెలుగులు మధ్యన ఆలయం కనువిందు చేయనుంది. దేశ, విదేశాల నుంచి 108 రకాల పుష్పాలు తెప్పిస్తున్నారు. కళ్ళు మిరుమిట్లు గొలిపేలా విద్యుత్ దీపాల అలంకరణలు, పలు రకాల పండ్లు, పచ్చని పందిళ్లు భక్తులకు స్వాగతం పలికేందుకు తుమ్మలగుంట ఆలయం ప్రత్యేకంగా ముస్తాబవుతోంది. తిరుమల శ్రీవారి ఆలయంలో తెరచుకునే వైకుంఠ ద్వారంలో వెళ్లలేని భక్తులు అదే రీతిలో ఏర్పాటు చేస్తున్న తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయ వైకుంఠ ద్వారం దర్శనానికి వస్తుంటారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా నలుమూలల నుంచి భక్తులు అధికంగా తరలి వచ్చే అవకాశం ఉన్నందున ఆలయ నిర్వాహకులు అందుకు తగినట్టుగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఆగమ శాస్త్రం ప్రకారం వైకుంఠ ఏకాదశి పర్వదినాన ప్రత్యేకంగా అభిషేకం, పూజాదికాలను నిర్వహించనున్నారు. వైకుంఠ ద్వార దర్శనం ఏర్పాట్లుపై ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఆలయ సిబ్బంది, ఉత్సవ కమిటీ సభ్యులతో కలసి ప్రతి ఏటా వైకుంఠ ఏకాదశికి చేపట్టే ఏర్పాట్లు పనుల నిర్వహణపై ఆరా తీశారు. ఇప్పటికే ఆలయం వద్ద తీసుకోవాల్సిన భద్రతా ఏర్పాట్లపై తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్‌తో పాటు చంద్రగిరి డీఎస్పీ కార్యాలయంలో లేఖను అందించారు. పోలీసుల సూచనల మేరకు ఆలయం ముందు సమీపంలో ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేస్తున్నారు. ఆలయంలో అధిక రద్దీ ఏర్పడిన సమయంలో భక్తుల నియంత్రణపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి కూడా ఆరా తీశారు. ఈ సమావేశంలో ఆలయ ఈవో నల్లందుల సుబ్బరామిరెడ్డి, పలువురు అధికారులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయతీల ఆదాయాన్ని పెంచుటకు ఆర్థిక ప్రణాళికలు

విశాలాంధ్ర-చిట్టమూరు : పంచాయతీల ఆర్థిక పరిస్థితి మెరుగు కోసం సంపద సృష్టిలో ప్రజలను భాగస్వామ్యం చేయాలని ఎంపీడీవో ఉమామహేశ్వర రావు సూచించారు.శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ ఆర్థిక వనరుల పెంపు,స్వామిత్వ సర్వేపై పంచాయతీ కార్యదర్శులకు, వీఆర్వోలకు, సచివాలయ సిబ్బందికి ఒకరోజు శిక్షణా కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పంచాయతీల ఆర్థిక పరిస్థితి పెంచుకోవడానికి సరైన ఆర్థిక ప్రణాళిక అవసరమన్నారు.ఇందులో భాగంగానే ఉత్పాదకత పెంచడం,పెట్టుబడులు,పొదుపు అలవాట్లు, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవడం ముఖ్యమన్నారు.దీనివల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పటిష్టపడి ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయన్నారు.ఈ నేపథ్యంలోనే ప్రజలకు నగదు నిర్వహణ,అప్పుల నిర్వహణ వంటి అంశాలపై అవగాహన కల్పించాల్సిన ఉందన్నారు. అలాగే పంచాయతీల్లో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచి, స్వచ్ఛమైన తాగునీటిని అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు,డిజిటల్ అసిస్టెంట్ లు,ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు, సర్వేర్లు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

జగన్ పుట్టిన రోజున రక్తదానం, అన్నదానం: ఎంపిపి

విశాలాంధ్ర-వి. కోట: రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలోని వైఎస్సార్ సర్కిల్ వద్ద కేక్ కట్ చేయడంతో పాటు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించే కార్యక్రమం ఉంటుందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్, ఎంపీపీ యువరాజ్ తెలిపారు. అనంతరం స్థానిక శ్రీధర్ మెడికల్స్ సమీపంలో అన్నదాన కార్యక్రమం తో పాటు రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండలంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ లు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు

డ్రైనేజీ సమస్య శాశ్వతంగా పరిష్కారం కావడంతో స్థానికులు హర్షం

విశాలాంధ్ర-రామకుప్పం: మండల కేంద్రమైన మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని తిమ్మసముద్రం కాలనీలో కొంత కాలంగా స్థానికులు డ్రైనేజీ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వెంకటరమణ దృష్టికి తీసుకెళ్లాలన వెంటనే స్పందించిన ఆయన సంబంధిత పంచాయతీ సిబ్బంది తో పారిశుద్ధ్య కార్మికులు నిల్వ ఉన్న నీటిని డ్రైనేజీ లో కూరుకు పోయిన వ్యర్థాలను తొలగించి డ్రైనేజీ వ్యవస్థను క్రమబద్ధీకరించడంతో హర్షం వ్యక్తం చేస్తున్నామని స్థానికులు పేర్కొన్నారు కార్యక్రమంలో ఐటీడిపి మండల అధ్యక్షుడు సురేష్, మరియు, మైనారిటీ అధ్యక్షుడు ఆదిల్ బాషా, చాంద్ బాషా, నిసార్, సుబ్రి, మంజునాథ్, తదితరులు పాల్గొన్నారు

భూసార పరీక్ష ఫలితాలపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలంలో జిల్లా వనరుల కేంద్రం, తిరుపతి ఆధ్వర్యంలో భూసార పరీక్ష ఫలితాలపై శనివారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూసార పరీక్ష ప్రాముఖ్యత, ఫలితాల ఆధారంగా ఎరువుల వినియోగం వల్ల కలిగే లాభాలపై రైతులకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ, భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా పంటలకు అవసరమైన ఎరువులను వినియోగిస్తే సాగు ఖర్చులు గణనీయంగా తగ్గడమే కాకుండా ఆహార భద్రత, ఆరోగ్య భద్రత కూడా మెరుగవుతాయని తెలిపారు. తిరుపతి రూరల్ మండల వ్యవసాయ అధికారి సుబ్బారావు మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా భూసార పరీక్ష ఫలితాలను ఆధారంగా చేసుకుని మాత్రమే ఎరువుల వాడకం చేయాలని సూచించారు. ఈ విధానం పర్యావరణ పరిరక్షణకు తోడ్పడటంతో పాటు నేల ఆరోగ్యాన్ని కాపాడుతుందని తెలిపారు.ఖరీఫ్%-%2025లో తమ పొలాల మట్టిని రైతు సేవా కేంద్రాల ద్వారా భూసార పరీక్షకు పంపిన రైతులు, తమకు సంబంధించిన రైతు సేవా కేంద్రాల నుంచి భూసార పరీక్ష ఫలితాల కార్డులను తప్పనిసరిగా పొందాలని సూచించారు. వాటి ఆధారంగానే ఎరువుల వినియోగ యాజమాన్య పద్ధతులను అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం తిరుపతికి చెందిన వ్యవసాయ అధికారులు, సిబ్బంది, తిరుపతి రూరల్ మండల రైతు సేవా కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకను జయప్రదం చేద్దాం: జీకే

విశాలాంధ్ర-కేవీబీ పురం: రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు, నవరత్నాల సృష్టికర్త,సంక్షేమ రథసారథి, అభివృద్ధి ప్రధాత, జనహృదయ నేత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,ప్రజా నాయకుడు, రాజన్న తనయుడు వై.యస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా నేడు ఉదయం 9:30 గం.కు కె.వి.బి పురం మండల కేంద్రంలోని మహానేత స్వర్గీయ డా.వై.యస్ రాజశేఖర్ రెడ్డి, విగ్రహం నందు జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాలని ఈ కార్యక్రమానికి ఎంపీపీ, జడ్పిటిసి, మాజీ స్టేట్ డైరెక్టర్లు, జిల్లా మహిళా అధ్యక్షురాలు, మాజీ సింగల్ విండో చైర్మన్లు,రాష్ట్ర-జిల్లా- మండల స్థాయి అన్ని అనుబంధ విభాగాల అధ్యక్షులు మరియు సభ్యులు, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

నేడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర చిట్టమూరు: నేడు (ఆదివారం) మండలం కేంద్రంలో ని కొత్తగుంట గ్రామంలో ఉన్న దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి, మన ప్రియతమ నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఉదయం 9 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు సన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి శనివారం తెలిపారు. ఈ వేడుకలకు మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు అభిమానులు, శ్రేయోభిలాషులు, తరలి రావలసిందిగా పిలుపునిచ్చారు.

వెలుగు మండల మహిళా సమాఖ్యతో సమన్వయంతోనే ప్రకృతి వ్యవసాయం సాధ్యం

విశాలాంధ్ర-తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలంలో వెలుగు మండల మహిళా సమాఖ్య సమావేశ మందిరంలో శనివారం ప్రకృతి వ్యవసాయ శాఖ, వెలుగు శాఖల సమన్వయంతో మండల స్థాయి సమావేశాన్ని మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రకృతి వ్యవసాయాన్ని గ్రామస్థాయిలో విస్తరించడంలో మహిళా సంఘాల పాత్రపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం తిరుపతి జిల్లా పథక సంచారకులు ఏ.షణ్ముగం మాట్లాడుతూ ఆరోగ్యం ప్రతి ఒక్కరికీ అత్యంత అవసరమని అన్నారు. ప్రతి కుటుంబం పెరటి తోటలు సాగు చేసి స్వచ్ఛమైన కూరగాయలు వినియోగించాలని సూచించారు. భూమి ఉన్న రైతులు ప్రతి పంటను ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేసి, తామే వినియోగించడంతో పాటు ఇతరులకు కూడా అందించాలని కోరారు. భూమిని 365 రోజులు కప్పి ఉంచే విధానం అమలు చేస్తే వాతావరణ మార్పును ఎదుర్కొనే దిశగా ముందడుగు వేయగలమని తెలిపారు. అలాగే పిఎండిఎస్,ఆర్డిఎస్ కార్యక్రమాల ప్రాధాన్యతను వివరించారు. ప్రతి రైతు ప్రభుత్వ అనుసంధాన సంస్థలతో భాగస్వామ్యంగా ఉండాలని,ఆహార పంటలు మరియు ఆర్థిక పంటలను సమతుల్యంగా సాగు చేయాలని సూచించారు. ఏడీపీఎం పట్టాభి రెడ్డి మాట్లాడుతూ ప్రతి వీఓ సమావేశంలో ప్రకృతి వ్యవసాయ అంశాన్ని అజెండాగా చేర్చి చర్చించాలని,దీనిని మహిళా సంఘాలు తమ బాధ్యతగా తీసుకొని కార్యక్రమానికి పునాది వేయాలని కోరారు. ఎస్ఆర్పీ భాను మూర్తి మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో మహిళా సంఘాలే కీలకమని తెలిపారు.ప్రకృతి వ్యవసాయాన్ని మహిళలు ముందుకు తీసుకెళ్లే బాధ్యత తీసుకుంటే కుటుంబానికి సంపూర్ణ ఆరోగ్యం అందించవచ్చని అన్నారు.అదేవిధంగా అయ్యప్ప నాయుడు తన అనుభవాలను పంచుకుంటూ, ప్రకృతి వ్యవసాయం ద్వారా ఆదర్శ రైతుగా ఎదిగినట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో ఎపియం, సీసీలు, మండల మహిళా సమాఖ్య ఈసీ సభ్యులు, వీఓఏలు, మహిళా రైతులు, అలాగే వ్యవసాయ, ఉద్యానవన, పట్టు పరిశ్రమ (సెరికల్చర్) శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న వ్యాసరాజ మఠం పీఠాధిపతి

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని కర్నాటకలోని శ్రీ వ్యాసరాజ మఠం పీఠాధిపతి విద్యాశీషతీర్థ స్వామీజీ శనివారం దర్శించుకున్నారు. ముందుగా ఆలయం వద్దకు స్వామిజీ చేరుకోగానే టిటిడి అర్చకస్వాములు, అధికారులు ఇస్తికఫాల్ స్వాగతం పలికి, అనంతరం శఠారి సమర్పించి మేళతాళాల మధ్య (పెద్దమర్యాద) స్వాగతం పలికారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్న స్వామీజీకి దర్శనానంతరం ఆలయ అధికారులు అమ్మవారి వస్త్రం, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఏఈవో దేవరాజులు, ఏవీఎస్వో రాధాకృష్ణ మూర్తి, సూపరింటెండెంట్లు ముని చెంగ్రాయలు, సురేష్, ఇన్స్పెక్టర్లు ప్రసాద్, సుభాస్కర్ నాయుడు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్ వాడండి.. ప్రాణాలు రక్షించుకోండి.

విశాలాంధ్ర-కార్వేటినగరం: హెల్మెట్ వాడండి.. విలువైన ప్రాణాలను రంచించుకోండని ఎస్.ఐ తేజశ్వని అన్నారు. శనివారం పోలీస్ స్టేషన్ నుంచి వేణుగోపాలస్వామి ఆర్చి వరకు సీ.ఐ హనుమంతప్ప ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ మాట్లాడుతూ ప్రతి ద్విచక్రవాహదారుడు వాహనాన్ని నడేటప్పుడు హెల్మెట్ను విధిగా దరించి విలువైన ప్రాణాలను రక్షించుకుని తమ కుంటుభానికి అండగా ఉండాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా ద్విచక్రవాహనాల వల్ల ప్రమాదాలు చోటు చేసు కుంటూ ప్రాణాలను పోగొట్టుకుం టున్నారని అన్నారు. అందువల్ల ప్రతి ద్విచక్రవాహన దారుడులు హెల్మెట్ వాడితే ప్రాణాలకు శ్రీరామరక్ష లాగా ఉంటుందని తెలిపారు. ఆలాగే వాహనానికి సంబంధించిన రికార్డులను, లైసెన్సును సక్రంగా ఉంచుకోవాలని, 18 సంవత్సరాల లోపు పిల్లలు వాహనాలు నడిపితే వాహన యజమానిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదే విధంగా కార్వేటినగరం మండలంలోని పెట్రోలు బంకుల వద్ద ద్విచక్రవాహదారులు హెల్మె ధరించిన వారికి మాత్రమే పెట్రోల్ పట్టాలని యజమానులను ఆదేశించారు. అలాగే నో హెల్మెట్.. నో పెట్రోల్ నినాదానికి సంబంధింన బోర్డులను పెట్రోల్ బంకుల వద్ద ఏర్పాటు చేయాలని సూచించారు.

ప్రతి ఒక్క విద్యార్థి నైపుణ్యాలపై అవగాహన కలిగి ఉండాలి

విద్యార్థులు ఆంగ్ల భాష పై పట్టు సాధించాలి
జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర-చిత్తూరు: ప్రతి ఒక్క విద్యార్థి నైపుణ్యాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. శనివారం మహాత్మ జ్యోతిరావు పూలే భవనం నందు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలోకెరిర్ ఎక్స్పో ఎగ్జిబిషన్ ప్రారంభించారు. సుమారు 20 స్టాల్స్, క్యారియర్ మోడల్ కాంపిటీషన్ 107 టీములు, ఒకేషనల్ టీంలు 88, డ్రాయింగ్ పోటీలలో 96 టీములు పాల్గొన్నారు, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి కృషి చేయాలని పేర్కొన్నారు. గణితం ఇంగ్లీష్ వంటి వంటి సబ్జెక్టుల పైన మంచి పట్టు సాధించి ఉన్నత ఉద్యోగాలు ఏ విధంగా వస్తాయో తెలుసుకునేందుకు ఇది చక్కటి వేదిక అన్నారు. హైస్కూల్ విద్యార్థులు ప్రతి సబ్జెక్టు పైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఆసక్తి కలిగిన రంగంలో విద్యార్థులను తీర్చిదిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టుతున్నదని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యార్థులుఆంగ్ల దినపత్రిక పై ప్రతిరోజు 20 నిమిషాలు చదవాలని తెలిపారు, యూట్యూబ్లో, విజ్ఞానానికి సంబంధించిన ఎన్నో విషయాలు ఉన్నాయని వాటిని తెలుసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ డెవలప్మెంట్ ద్వారా అనేక పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు, జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాలలో, యూనివర్సిటీలలో పలు కోర్సులు ప్రవేశపెట్టి విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తున్నదని చెప్పారు. విద్యార్థులు పోటీపడే విధంగా ఉండాలని నెట్వర్క్ నైపుణ్యాలను అభ్యసించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజేంద్రప్రసాద్, సర్వ శిక్ష అభియాన్ అధికారి వెంకటరమణ,సంబంధిత అధికారులతో పాల్గొన్నారు

తొండవాడ పాఠశాలలో శుభ్రత కార్యక్రమం

విశాలాంధ్ర-చంద్రగిరి: స్వచ్ఛభారత్ - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా చంద్రగిరి మండలం తొండవాడ పంచాయతీలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల, పాఠశాల చుట్టూ పరిసర ప్రాంతాలను శుభ్రం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి (బుజ్జి రెడ్డి) జనసేన పార్టీ సీనియర్ నాయకులు తపసి మురళి రెడ్డి మాట్లాడుతూ, స్వచ్ఛత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి కర్తవ్యమని పేర్కొన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్య కరమైన సమాజాన్ని నిర్మించవచ్చని, స్వచ్ఛమైన వాతావరణమే ఉత్తమ జీవన ప్రమాణాలకు నాంది అని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని విద్యార్థులకు సూచించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్వచ్ఛభారత్ లక్ష్యాలను విజయవంతం చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా ముందడుగు వేస్తోందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా పరిశుభ్రత కార్యక్రమాలు వేగంగా అమలవు తున్నాయని పేర్కొన్నారు. విద్యార్థుల చేత పరిశుభ్రత పాటించేలా ప్రతిజ్ఞ చేయించారు. ఈ శుభ్రత కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ అయ్యప్ప, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, ప్రధానోపాధ్యాయుడు భాస్కర్, ఉమాపతి రెడ్డి కె. శంకర్ యాదవ్, వావులూరి రాఘవేంద్ర, పంచాయతీ కార్మికులు, స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి సంపూర్ణ సహకారం అందించిన పంచాయతీ కార్యదర్శికి, పారిశుధ్య సిబ్బందికి నిర్వాహకులు, మోహన్ రెడ్డి, మురళి రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి: గుర్తుతెలియని వాహనం ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. పూతలపట్టు నాయుడుపేట జాతీయ రహదారి అగరాల సమీపంలో గల నారాయణ కళాశాల సమీపంలో శుక్ర వారం రాత్రి ఈ సంఘటన చోటుచేసుకుంది. మృతుడు సుమారు 40 సంవత్సరాల వయసు కలిగి తెల్లని బ్లూ లైన్లు గీ్రలు కలిగిన టీషర్టు, సిమెంట్ కలర్ ప్యాంటు ధరించి ఉన్నాడు. మృతుని వద్ద ఆధారాలు ఏవి దొరకలేదు. ఎస్సై ప్రవల్లిక స్థానిక వీఆర్వో విజయ్ ఆధ్వర్యంలో మృతదేహానికి పంచనామా నిర్వహించి శవ పరీక్ష నిమిత్తం తిరుపతి ఎస్వీ వైద్య కళాశాలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుని వివరాలు తెలిసినవారు సిఐ సురేష్ కుమార్ సెల్:94407 96760, ఎస్సై ప్రవల్లిక సెల్ 76718 45685నెంబర్ లకు ఫోన్ చేయవలసిందిగా పోలీసులు కోరారు.

ప్రభుత్వ పాఠశాలలు, వైద్య కళాశాలలను ప్రైవేటు భాగస్వామ్యం కిందకు తీసుకురావడం ప్రమాదకరం

విశాలాంధ్ర-వడమాల పేట: ప్రభుత్వ విద్య ప్రైవేట్ పబ్లిక్ పార్ట్నర్ షిప్ వైద్య రంగాల ప్రైవేటీకరణను తక్షణమే నిలిపివేయాలి. ఆంధ్రప్రదేశ్లో ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పబ్లిక్ పార్ట్నర్ షిప్ విధానంలో కొనసాగించడంలో తప్పులేదన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యలను, అలాగే ప్రభుత్వ వైద్య విద్యను ప్రైవేటు చేతుల్లోకి నెట్టే విధంగా 10 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పబ్లిక్ పార్ట్నర్ షిప్ విధానంలో నడపాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఆల్ ఇండియా డెమోక్రటిక్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ తీవ్రంగా ఖండిస్తుంది.

శాస్త్రోక్తంగా శనీశ్వరస్వామికి తైలాభిషేకం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఉన్న శనీశ్వరస్వామికి శనివారం శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి నువ్వుల నూనె, మంచినూనె, పాలు, పెరుగు, చందనం, నారికేళం, కలశ జలాలతో అభిషేకం చేశారు. అనంతరం స్వామివారిని పలు పుష్పాల తో విశేషంగా అలంకరించారు. విశేష పూజలు నిర్వహించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకు న్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు రామకృష్ణ శర్మ, గజానన శర్మ తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా జగన్ ముందస్తు జన్మదినం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముందస్తు జన్మదిన వేడుకలు శనివారం శ్రీకాళహస్తిలో జరిగాయి. మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని రామసేతు వంతెన నుంచి వైయస్సార్ విగ్రహం వరకు ఊరేగింపు చేశారు. వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కటింగ్ నిర్వహించి అన్నదానం చేశారు. ద్విచక్ర వాహనంలో వచ్చిన వారికి హెల్మెట్లను పంపిణీ చేశారు. ఐదు సంవత్సరాలలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిన జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ముందుగా నిర్వహించడం సంతోషంగా ఉందని మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అంజూరు శ్రీనివాసులు, కృష్ణారెడ్డి, రాజు, ఫరీద్, మునికృష్ణారెడ్డి కూడా పాల్గొన్నారు.

జగనన్న జన్మదినం ఘనంగా నిర్వహించాలి: నేదురుమల్లి

విశాలాంధ్ర-వెంకటగిరి: జనహృదయనేత, మాజీ ముఖ్యమంత్రి, వైయస్ఆర్సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం వైఎస్ఆర్సిపి శ్రేణులు ఘనంగా నిర్వహించాలని వెంకటగిరి నియోజకవర్గ వైయస్సార్సీపీ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ఏకైక నాయకుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి మాత్రమేనని అన్నారు. ఆయన నాయకత్వంలోనే రాష్ట్ర భవిష్యత్తు ఆధారపడి ఉందని స్పష్టం చేశారు. సంచలనాత్మక నిర్ణయాలతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత జగనన్నకే దక్కుతుందని పేర్కొన్నారు. పేదలు, మధ్యతరగతి సహా అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా సేవా కార్యక్రమాలు కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. నేదురు మల్లి బంగ్లాలో రక్తదాన శిబిరం నేడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా నేదురుమల్లి నివాసంలో నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త శ్రీ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్, రక్తదాన శిబిరం నిర్వహించనున్నారు. వైఎస్ఆర్సిపి శ్రేణులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని నేదురుమల్లి కార్యాలయం వర్గాలు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

గూడూరును జిల్లా చేయాలి

22న కోట సునీల్ కుమార్ ఆధ్వర్యంలో హోమం

విశాలాంధ్ర-గూడూరు: గూడూరుని జిల్లాగా ప్రకటించాలని జరుపుతున్న మహోత్కృష్ట ఉద్యమంలో ఈనెల 22 న సోమవారం ఉదయం 9.30 గంటల కు గూడూరులోని టవర్ క్లాక్ సెంటర్ సమీపము నందు గూడూరు జిల్లా సాధన కమిటీ వారి ఆధ్వర్యంలో శ్రీ విజయ దుర్గ అమ్మవారి ఉపపీఠం తరపున వేద పండితుల ఆధ్వర్యంలో శ్రీ విజయ దుర్గ అమ్మవారి సహిత, రుద్ర హోమం, శ్రీ లక్ష్మీనరసింహస్వామి, దశమహా విద్యల హోమం శ్రీ ఆంజనేయ స్వామి వారి మన్యుసూక్త హోమం ఇతర దేవతల హోమాలు నిర్వహించబడును అని శ్రీ విజయ దుర్గ అమ్మ వారి ఉప పీఠం నిర్వాహకులు కోట సునీల్ స్వామి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ప్రాంతం సస్యశ్యామలంగా అభివృద్ధి చెందాలని, జిల్లాగా ప్రకటించి మన ప్రాంతం ఆర్థికంగా మరింత ఉన్నత స్థాయిలో అభివృద్ధి జరగాలని భగవంతుని వేడుకుంటూ ఈ యాగం నిర్వహించబడుతుందన్నారు. గూడూరు ప్రాంతవాసుల సౌలభ్యం కోసం నిర్వహిస్తున్న ఈ యాగానికి మీరంతా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు.

గ్రామాల్లోని విద్యుత్ సమస్యలను పరిష్కరించాలి: ఎంపీపీ భాస్కర్ రెడ్డి

విశాలాంధ్ర-పుంగనూరు: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అప్పాజీ మండల సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో మండల ఎంపీపీ భాస్కర్ రెడ్డి అధ్యక్షత వహించారు మండల అభివృద్ధికి సంబంధించిన పలు బిల్లులకు సభ్యులు ఆమోదం తెలపడం జరిగింది ఈ సందర్భంగా ఎంపీటీసీలు సర్పంచులు తమ గ్రామాల్లో ఉన్న విద్యుత్ సమస్యలను సమావేశం దృష్టికి రావడం జరిగింది ఈ సమస్యలు పరిష్కరించాలని విద్యుత్ ఏఈ కి ఎంపీపీ భాస్కర్ రెడ్డి సూచనప్రాయంగా తెలియజేశారు సమస్యలన్నిటిని పరిష్కరిస్తామని విద్యుత్ అధికారులు తెలియజేశారు గ్రామాల్లో నీటి సమస్యలపై సర్పంచుల అధికారులు నిరుద్యోగం జరిగింది సంబంధాధికారి సమస్యల పరిష్కారం కోసం కొంత నిధులు కొరత ఉండటం వలన పనులు చేయలేకపోతున్నామని నిధులు సమకూర్చుకుని వెంటనే సమస్యలు పరిష్కరిస్తామని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సమితి యాదవ్ సర్పంచులు ఎంపిటిసిలు పాల్గొన్నారు.

సిపిఐ శత వార్షికోత్సవాలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-వెంకటగిరి: లిజిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య సిపిఐ శతవాసికోత్సవాలను వెంకటగిరి నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటగిరి నియోజకవర్గ బాధ్యులు చిన్నం పెంచలయ్య పిలుపునిచ్చారు. శనివారం వెంకటగిరి గవర్నమెంట్ హాస్పిటల్ సర్కిల్లో సిపిఐ ముఖ్య సమావేశం ఎస్వి నరసింహులు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బ్రిటిష్ సామ్రాజ్య వాదులకు ఎదురొడ్డి దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని నినదించిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని ఇలాంటి ఘన చరిత్ర కలిగిన పార్టీ శత వార్షికోత్సవాలు ప్రజలందరి భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. సిపిఐ ఎర్ర జెండా ఎన్నో నిర్బంధాలను ఎదుర్కొని అనేక పోరాటాలను నిర్వహించి విజయాలను సాధించిందని కొనియాడారు నైజాం నవాబులు కు వ్యతిరేకంగా తెలంగాణలో వెట్టి చాకిరి కి వ్యతిరేకంగా పోరాడిందన్నారు. భూమిలేని ప్రతి రైతుకు భూమి పంచాలని భూ పోరాటాల నడిపి వేలాది ఎకరాల భూమిని పంచిన చరిత్ర సిపిఐ దన్నారు. కార్మిక కర్షక విద్యార్థి యువజన మహిళ హక్కుల కోసం నిరంతరం ఉద్యమించి పార్లమెంటులో అనేక చట్టాల రూపకల్పనకు పూనుకున్న పార్టీ సీపీఐ. మతోన్మాద బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎర్రజెండా పార్టీల పైన బురదజల్లే కార్యక్రమాన్ని తీసుకొని మతతత్వాన్ని కులతత్వాన్ని ప్రజల్లో నింపి రెచ్చగొట్టాలని చూస్తున్నదని అన్నారు. మార్క్స్ రచించిన సిద్ధాంతాన్ని అంతం చేయడానికి మతోన్మాదుల శక్తి సరిపోదని కేవలం ఆపరేషన్ కగారు పేరుతో మనుషుల్ని చంపవచ్చు తప్ప సిద్ధాంతాన్ని చంపలేరని అన్నారు.

స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్రాతో పాఠశాలల అభివృద్ధి: ఎమ్మెల్యే కురుగొండ్ల

విశాలాంధ్ర-వెంకటగిరి: స్వచ్ఛత కేవలం ప్రభుత్వ కార్యక్రమంగా కాకుండా ప్రజా ఉద్యమంగా మారినప్పుడే రాష్ట్రం నిజమైన అభివృద్ధి బాటలో నడుస్తుందని వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల వసతులను మెరుగుపరచి, విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆయన వెల్లడించారుశనివారం స్థానిక బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమంలో ఎమ్మెల్యే స్వయంగా పాల్గొని పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి, పరిసరాలను శుభ్రం చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీరు, పారిశు ధ్యం వంటి మౌలిక సదుపాయాలు మెరుగుపడితేనే విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెరుగుతుందని పేర్కొన్నారుస్వచ్ఛత అనేది ఒకరోజు చేసే కార్యక్రమం కాదని, నిరంతర బాధ్యతగా మారాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. పాఠశాలల పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే విద్యార్థులు ఆరోగ్యంగా ఎదిగి సమాజానికి ఉపయోగపడే పౌరులుగా మారతారని ఆయన అభిప్రాయపడ్డారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ద్వారా గ్రామాలు, పట్టణాలు మాత్రమే కాకుండా విద్యా సంస్థల్లోనూ సానుకూల మార్పు తీసుకురావాలన్నదే ప్రభుత్వ సంకల్పమని తెలిపారుఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, వివిధ శాఖల అధికారులు, పాఠశాల సిబ్బంది పాల్గొని స్వచ్ఛతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు.

టికే పురం ఎస్టీ కాలనీలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-పిచ్చాటూరు: పిచ్చాటూరు మండలం టీకే పురం పంచాయతీ పరిధిలోని ఎస్టీ కాలనీలో శనివారం ముందస్తు క్రిస్మస్ వేడుకలను సేవా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు. స్మైల్ చిల్డ్రన్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ట్రస్ట్ చారిటబుల్ ఫౌండర్, డైరెక్టర్, హెచ్ఎంటీ ఫౌండర్ సెల్వరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.క్రిస్మస్ పండుగను కేవలం ఆనందోత్సవంగా కాకుండా సేవా భావనతో మేళవించి నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గుడ్ షెపర్డ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో పేద ప్రజలకు దుప్పట్లు, చిరు పంపిణీ చేశారు. పిచ్చాటూరు, కెవిబి పురం మండలాల్లోని 20 గ్రామాల పరిధిలో పేద కుటుంబాలకు సహాయం అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. అలాగే ఏయిడ్స్ బాధితులకు, అవసరంలో ఉన్న వర్గాలకు సామాజిక సేవల ద్వారా అండగా నిలుస్తున్నామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సెల్వరాజ్ మాట్లాడుతూ, పేద విద్యార్థులకు ఉచిత విద్య అందించాలనే లక్ష్యంతో జాయ్ ట్యూషన్ సెంటర్ ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. విద్యా సేవలో భాగంగా పనిచేస్తున్న వాలంటీర్లకు వేతనాలు కూడా అందజేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్న పాస్టర్ అన్బురాజ్, పాస్టర్ పాల్గుణ క్రిస్మస్ సందేశాన్ని అందిస్తూ, ప్రేమ, కరుణ, సేవా భావనలతో సమాజంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.సేవా కార్యక్రమాలతో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలు ఆదర్శప్రాయమని స్థానికులు ప్రశంసించారు.

రోడ్డుపై వరి నాట్లు.. కాంగ్రెస్ వినూత్న నిరసన

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: వర్షం నీటితో నిండిన రోడ్డును బాగు చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం శ్రీకాళహస్తి మండలం వేడం రోడ్డుపై నిరసన కార్యక్రమం జరిగింది. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బాల గురవం ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు రోడ్డుపై వరి నాట్లు వేసి నిరసన తెలిపారు. రెండు వారాల క్రితం కురిసిన వర్షాలకు రోడ్డుపై ఇప్పటికీ నీళ్లు నిలిచాయని, ప్రజలు, వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉందని తెలిపారు. ప్రజలు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం, అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆయన ఆరోపించారు. అత్యవసర సమయంలో శ్రీకాళహస్తి పట్టణానికి వెళ్లడానికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అధికారులు వెంటనే చర్యలు తీసుకొని రోడ్డును మరమ్మతు చేయాలని, వర్షం నీళ్లు రోడ్లపైకి రాకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా వరినాట్లు వేస్తున్నామని, ప్రజలు సమస్యలపై పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం పార్టీ సమన్వయకర్త దామోదర్ రెడ్డి, పార్టీ నాయకులు సురేందర్ రెడ్డి, రాహుల్, నవీన్, ఆసిఫ్, కళ్యాణ్ తదితరులు కూడా పాల్గొన్నారు.

వేణుగోపాల స్వామి ఆలయంలో పరకామణి లెక్కింపు

విశాలాంధ్ర-కార్వేటినగరం: శ్రీ కార్వేటి నగరం లోని రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో శనివారం పరకామణి లెక్కింపుగా ఒక లక్ష 32 వేల 386 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారి సురేష్ కుమార్ తెలి పారు. ఈ ఆదాయాన్ని టిటిడిఓ కి జమ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. భక్తులకు కృతజ్ఞతలు తెలియజేశారు. పరకామణి లెక్కింపులో టీటీడీ సిబ్బంది పాల్గొన్నారు.

బినామీ పట్టాలను రద్దు చేయాలి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం ఇనగలూరు రెవెన్యూ పరిధిలోని బినామీ పట్టాలను రెవెన్యూ అధికారులు వెంటనే రద్దు చేయాలని సీపీఐ ఏరియా కార్యదర్శి గురవయ్య డిమాండ్ చేశారు. శనివారం ఆయన ఆక్రమణకు గురైన భూములను పరిశీలించారు. స్థానికంగా ఉన్న వారి భూములను ఇతరులు ఆక్రమిస్తున్నారని వారి పేరుతో పట్టాలను మార్చుకుంటు న్నారని ఆరోపించారు. స్థానికేతరులు, ఆర్మీలో పని చేసినట్లు రికార్డులు సృష్టించి భూములను తీసుకుంటున్నారని, అదేవిధంగా వివిధ రకాల పరిశ్రమలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆక్రమిస్తున్నారని ఆరోపించారు. అధికార పార్టీ నాయకులు పట్టాలను సృష్టించుకుంటున్నారని కలెక్టరు జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరించాలని కోరారు.

విశ్వభారతిలో గ్రీన్ డే వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణం గోపాల వనంలో గల విశ్వభారతి ఇంగ్లీషు మీడియం పాఠశాలలో శనివారం గ్రీన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగం గా పిల్లలు అందరూ గ్రీన్ డ్రెస్ లో వచ్చారు. పచ్చని మొక్కలు, పచ్చని కూరగాయలు తెచ్చారు. అలాగే మొక్కలు నాటారు. పాఠశాల మొత్తాన్ని గ్రీన్ కలర్ తో అలంకరణ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెడ్ మాస్టర్ శ్రీధర్, కరెస్పాండెంట్ శోభా గ్రీన్ డే ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమములో ఉపాధ్యాయులు వి.విజయ్, అఫ్రోజ్ బాబు, గురవయ్య, హసీనా పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులు పరిశీలన

విశాలాంధ్ర-పెద్దపంజాణి: మండలంలోని కోగిలేరు గ్రామపంచాయతీ పరిధిలోని బసవరాజు కండ్రిగ సమీపంలో జరుగుతున్న జాతీయ మహాత్మ గాంధీ ఉపాధి హామీ పనులను సర్పంచ్ రమేష్ బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా సప్లై చానల్ పనులను పరిశీలించి, ఉపాధి హామీ వేతనదారులకు చేసిన పనులకు సంబంధించి బిల్లులు సకాలంలో వారి ఖాతాల్లో పడేలా చొరవ చూపాలని ఫీల్డ్ అసిస్టెంట్ భార్గవికి సూచించారు. అలాగే పనులు కావాలనే వారికి మరిన్ని పనులు కల్పించేలా మండల స్థాయి అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి చర్యలు తీసుకోవాలన్నారు. చేపడుతున్న పనులలో ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకు వస్తే సంబంధిత అధికారులకు తెలిపి పరిష్కారానికి కృషి చేస్తానని ఉపాధి హామీ వేతనదారులకు చెప్పారు.

జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు ఘనంగా జరుపుకోవాలి



విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలంలో మాజీ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు ఘనంగా జరుపుకుంటున్నట్లు బైరెడ్డిపల్లి మండల నాయకులు రాష్ట్ర వైసీపీ కార్యదర్శి మొగశాల కృష్ణమూర్తి నాయకులు, కార్యకర్తలకు తెలియజేశారు.ప్రతి పంచాయతీ కేంద్రంలోనూ పుట్టినరోజును పురస్క రించుకొని అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమాలలో ప్రతి ఒక్క వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని, ఆయన పిలుపునిచ్చారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 21న జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సెలబ్రేషన్స్ మండలంలో ఘనంగా జరుపుకుంటున్నామని అదేవిధంగా ఈ సంవత్సరం కూడా ఆయన పుట్టినరోజుకు సన్నాహాలు చేస్తున్నామని కృష్ణమూర్తి ఈ సందర్భంగా మీడియాకు తెలియజేశారు.

సైన్స్ ఫెయిర్ లో రాష్ట్రస్థాయికి ఎంపికైన పిచ్చాటూరు విద్యార్థులు

విశాలాంధ్ర-పిచ్చాటూరు: పిచ్చాటూరు జిల్లా ఉన్నత పాఠశాల లో ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థులు స్వాతి మరియు మాన్విత సైన్స్ ఫెయిర్ ప్రాజెక్టు ప్రదర్శనలో రాష్ట్రస్థాయిలో ఎంపికయ్యారని జిల్లా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరి ప్రకాష్ తెలిపారు. ఈ ప్రదర్శనలో విద్యార్థుల ఆలోచన మేరకు గైడ్ టీచర్ భారతిని అభినందించారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులకు పిచ్చాటూరు మండల విద్యాశాఖ అధికారిని డాక్టర్ హేమమాలిని విద్యార్థులకు ధ్రువీకరణ పత్రం అందించి అభినందించారు.